# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 21 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8


## పోలీసుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్..8 అర్జీలు స్వీకరణ



మిగతా2లో

# రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు మొదటి కూలీగానే పనిచేస్తా




రాష్ట్రానికి మంత్రి అయినా జిల్లాకు మొదటి కూలీ గానే పనిచేస్తానని రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం బెలుగుప్ప మండలం బి.రామసాగరంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ రోజుకి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. నేను రాష్ట్రానికి మంత్రి అయినా జిల్లాకు మాత్రం మొదటి కూలీగానే పనిచేస్తానన్నారు. అందుకే ప్రజలు, మహిళల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల మధ్యలో ఉంటానని తెలిపారు. కాలువలు, బ్రిడ్జిలు, స్కూల్స్, ఇండ్లు, ఇండ్ల పట్టాలు, రోడ్లు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు ఆర్థిక స్వతంత్రాన్ని ఇచ్చే డ్వాక్రాలో కూడా అభివృద్ధిని చూపించాలని, ఇవన్నీ చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, బాధ్యత నుండి తప్పుకునే వ్యక్తిని కాదని, వీటన్నింటినీ పూర్తి చేయుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ - ఐదు అంశాలలో జిల్లా ప్రథమ స్థానం..జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

**బెలుగుప్ప సెప్టెంబర్20 మనంన్యూస్ :** మంత్రి పదవిలో ఉన్నందున నియోజక వర్గంలో తక్కువ సమయం కేటాయించడం జరుగుతోందని, నేను ఎక్కడున్నా జిల్లా, నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజునే పలు పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకాలు పెట్టడం జరిగిందని, పెన్షన్ ని 7 వేల రూపాయలు ఒకటో తేదీనే ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, నెల నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ కింద ఉద్యోగాల కల్పన, అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం, జిల్లాకు ఉపయోగపడేటువంటి డ్రిప్పు, స్ప్రింక్లర్ల పరికరాలను 90 శాతం సబ్సిడీతో పునరుద్ధరణ చేయడం జరిగిం దని, వీటితోపాటు ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమగ్ర ప్రాధాన్యతలను నిర్ణయించేందుకు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో పాటు రైతంగాన్ని, మహిళలను ఆదుకో వడానికి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిల బెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నా మన్నారు. అనంతపురం జిల్లా అవసరాలు తీర్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు,మంత్రులు, శాసనసభ్యులు అందరూ జిల్లా ప్రజల కోసం కూలీలుగా పని చేస్తా మనేనమ్మకాన్నిజిల్లారైతులకు ఇస్తున్నా మన్నారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో పాటు చేయాల్సిన లక్ష్యాలను కూడా నిర్దేశించు కుంటున్నా మన్నారు. భవిష్యత్తులోఎలాంటి కార్యక్ర మాలుచేపట్టాలి,ఒకఏడాదిలో ఏం చేయాలి, రెండు సంవత్స రాలలో ఏం చేయాలి, శాఖల వారీగా ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు రోడ్లు, లా అండ్ ఆర్డర్, లాంటి అన్ని ట్లోనూ కూడా లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగు తున్నామన్నారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. దేశంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో నడుస్తున్న

మిగతా2లో







# ఉద్యాన పంటలతో అధిక లాభాలు

✦ జిల్లాలో ఆదర్శంగా నిలిచిన రైతుల పంట పొలాలను సందర్శన

✦ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**శ్రీ సత్యసాయి జిల్లా సెప్టెంబర్20 మనంన్యూస్ :** తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే విధంగా ఉద్యానవన పంటలు పై ఎక్కువ ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రైతులకు సూచించారు. శుక్రవారం కొత్తచెరువు మండలంలోని భోగాపురం హరివర్ధన రెడ్డి, అరటి తోటలలో అంతర్ పంట లను,చిలమత్తూరు మండ లం కొం డూరు గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దేపల్లి గ్రామానికి చెందిన రైతు దానిమ్మ పండ్ల తోటలనుజిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చం ద్రశేఖర్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్ ఇతరఅధికారులు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.ఉద్యాన పంటల లో మంచి ఫలితాలు సాధించి మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.అరటి పంట ద్వారా మీ అనుభవాలు చెప్పవల సిందిగా జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా రైతు మాట్లాడుతూ సార్ నా పేరుహరి వర్ధన్ రెడ్డి కొత్తచెరువు మండలం భోగాపురం గ్రామానికి చెందిన వారము నాకు20ఎకరాలలో భూమి ఉన్నది ఏపీఎంఐపి వారి 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు తీసుకొని సాగు చేసినటువంటి అరటి పంట మొదటి పంటలోనే 120 టన్నుల దిగుబడి సాధించి 15,60,000 రూపాయలు ఆదాయాన్ని పొందడం జరిగినది. ఇప్పుడురెండవ పంట కూడా గెలల దశలోఉన్నదివివరించారు. వేరుశెనగ పంటను కూడా

మిగతా2లో



# రాజభాష హిందీకి విస్తృత ప్రచారం కల్పిద్దాం

✦ హిందీ భాషా దినోత్సవంలో మంత్రి పిలుపు



**పెనుకొండ సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** రాజభాషగా వెలుగొందుతున్న హిందీ భాషా మాధ్యమానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు సంసిద్ధులు కావాలని రాష్ట్ర బీసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పిలు పునిచ్చారు. శుక్రవారం పెనుకొండ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హిందీ దివస్ కార్య నిర్వాహక కమిటీ కన్వీనర్ జాబిలి చాంద్ భాషా అధ్యక్షతన హిందీ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ హాజరయ్యారు. అనంతరం మంత్రి సవితమ్మ జ్యోతి వెలిగించి హిందీ దివస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా2లో

# పోలీసుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్..8 అర్జీలు స్వీకరణ

**అనంతపురం సెప్టెంబర్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లావ్యాప్తంగా పోలీసులు ఎదు ర్కొంటున్న సమస్యలపై శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో జిల్లా ఎస్.పి.జగదీష్ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది వారి బదిలీలు, సస్పెన్షన్ రీఓక్, తదితర సమస్యలపై 08 పిటీషన్లు అందజేశారు. సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ జగదీష్ ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీడి.వి.రమణమూర్తి,ఎసీసిసి అంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో అధిక లాభాలు

పరిశీలించారు. అనంతరం చిలమత్తూరు మండలం కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ముద్దపల్లి గ్రామానికి చెందిన రైతు దానిమ్మ పండ్ల తోటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ రైతు తో మాట్లాడుతూ దానిమ్మ పంటను ఎందుకు వేశావని అడగగా వేరుశనగ తో ఆదాయం తక్కువగా ఉన్నందున ఉద్యానవన అధికారుల సహకారంతో దానిమ్మ పంటను సాగు చేయడం జరిగిందని అని తెలిపారు. నాకున్న 10 ఎకరాలలో జనవరి 2023 సంవత్సరంలో దానిమ్మ పంటను వేయడం జరిగింది. ఏప్రిల్ 2024 పంట చేతికి వచ్చిందని, పంట ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తానికి దానిమ్మ తోటలో సంవత్సరానికి 50వేల రూపాయలు ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి, వివిధ రకాల పండ్లను,మార్కెటు వివరాలను తెలుసుకొని, అనంతపురం మార్కెట్కు, బెంగళూరు మార్కెటుకుపండ్లను పంపిణీ చేయుచున్నానని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో, డివిజన్, మండల, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాజభాష హిందీకి విస్తృత ప్రచారం కల్పిద్దాం

జాతిని సమైక్యపరచి భారత పౌరుల్లో దేశభక్తిని పెంపొందించడంలో హిందీ ప్రముఖపాత్ర పోషిస్తోందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జాతిపిత మహాత్మా గాంధీ ప్రజల్లో జాతీయ భావాలను పెంపొందించేందుకు హిందీ భాషను ప్రధాన ఆయుధంగా చేసుకున్నాడన్నారు. రాష్ట్రస్థాయిలో మాతృభాషలను కాపాడు కుంటూనే జాతీయస్థాయిలో హిందీ భాష కనుమరుగు కాకుండా రక్షించుకోవాలని సూచిం చారు. అనంతరం సభాధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు హిందీ బాష పట్ల మరింత మక్కువను పెంపొందింప జేసేందుకు హిందీ దివస్ వంటి కార్యక్రమాలెన్నో నిర్వహిస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలోని హిందీ ఉపాధ్యాయులంతా ఒకే వేదికపై కలిసి హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం శుభపరిణామమన్నారు. భవిష్యత్తులో హిందీ భాషకు మరింత ప్రచారం కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రవిశంకర్ గురూజీ,మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, ఏపీటీఎఫ్ నాయకుడు కె.శ్రీనివాసులు, యు.టి.యఫ్ సుధాకర్ తదితరులు ప్రసంగించారు. అనంతరం హిందీ భాషా సేవకులతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను హిదీ భాషా సేవా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో రవిశంకర్ గురూజీ, కో కన్వీనర్ యాస్మిన్, సభ్యులు రవీంద్ర, తాహీర్ వలి, మహమ్మద్ యాసీన్, జహీరుద్దీన్, ప్రసన్న, ఎం జయచంద్ర, గిరి వరప్రసాద్, హెప్సిబా గ్రేస్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

### వందరోజుల పాలనలో ప్రజలకు ఎంతో మేలు చేసి చూపించాం

### ఎమ్మెల్యే బండారు శ్రావణి

**గార్లదిన్నె సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** పుట్లూరు మండలం పరిధిలోని ,చామవేముల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి100 రోజుల్లో ఇచ్చిన హామీలల్లో ముఖ్యమైన 5 హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారంగా ప్రతినెలా 1వ తారీఖున ఇంటి వద్దకే పెన్షన్ అందించి ఇంటి పెద్ద కొడుకుగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని అని అన్నారు.రానున్న రోజుల్లో చెప్పిన ప్రతి హామీను నెంవేరుస్తామని మ్మెల్యే శ్రావణి శ్రీ తెలియజేశారు.పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మీడియా ముందుకువచ్చి మోస పూరిత వాగ్దానాలు చేసి కనీసం ప్రజలలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసుకున్నాడని ధ్వజమెత్తారు.గత వైసిపి ప్రభుత్వం కేవలం ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రానికి ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు తమ ఎమ్మెల్యే ఎవరు అని కూడా తెలియని పరిస్థితి నెలకొందనితెలిపారు. ఈ కూటమి ప్రభుత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతినెల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు.

# రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు మొదటి కూలీగానే పనిచేస్తా

ప్రభుత్వం ఆశీస్సులతో గాడితప్పిన, కుంటుపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ వరదలు అతలాకుతలం చేసినా మళ్లీ నిలదొక్కుకునేలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో మన జిల్లాకు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖను పయ్యావుల కేశవ్ కు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. సత్యసాయి వాటర్ స్కీమ్ సంబంధించి ఎన్నో నెలలుగా జీతాలు పెండింగ్ లో 19 సత్య సాయి స్కీములు, 53 జిల్లా పరిషత్ లో ఉన్న స్కీములకు డబ్బులు చెల్లించక మనం పడుతున్న కష్టాలను జిల్లా అధికారులతో వెళ్లి మంత్రిగారితో చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారు చేసిన కృషి ప్రజలకు తెలియాలని ఉద్దేశంతో చెప్పడం జరుగుతోందని, 15వ ఆర్థిక సంఘం నుండి వచ్చిన నిధులను అనంతపురం జిల్లాకే కాకుండా మొత్తం రాష్ట్రానికి కేటాయింపు జరిగేలా చూశారన్నారు. సత్యసాయి ప్రాజెక్టుకు సంబంధించి ప్రత్యేకమైన నివేదిక ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఆ నివేదికలను తన వద్దకు వచ్చేటట్టు చూసి దీనిలో అనంతపురం జిల్లాకు 30 కోట్ల కేటాయించాల్సిందిగా కోరడం జరిగిందని, మొత్తం 30 కోట్లు జిల్లాకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో జరుపుకోవడం జిల్లా యంత్రాంగానికి గర్వించదగ్గ విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో అధికారుల పట్ల ఉండవలసిన బాధ్యతలను విస్తృతంగా మాట్లాడటం జరిగిందని, జిల్లాలో మంత్రిగారి దిశా నిర్దేశంతో పారదర్శకంగా, ప్రజల పట్ల స్నేహభావంతో ప్రభుత్వం అధికారులు పని చేయాలని తెలిపారు. ప్రజావేదికంటే మీకున్న సమస్యలను, సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని, అలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెన్షన్ పంపిణీ చేయు సమయంలో గౌరవ మంత్రి గారితో జిల్లాస్థాయిలో ప్రజా సమస్య వేదిక గురించి చర్చించడం జరిగిందని, మండల స్థాయిలో సమస్యలు మండల స్థాయిలోనే జరిగే విధంగా చూడాలని, రాబోయే సోమవారం నుండి తహసీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్, హార్టికల్చర్, పంచాయతీ తదితర మండల కార్యాలయాలలో ఒక బోర్డును ఏర్పాటు చేసే విధంగా చూస్తున్నామని, తద్వారా మండల స్థాయిలో సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలలో అనంతపురం జిల్లా నందు పెండింగ్ సమస్యలు లేకుండా, రీఓపెన్ శాతం తక్కువ ఉండేటట్టు చర్యలు తీసుకుంటూ జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈనెల 24వ తేదీ నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా అధికారులు అందరూ కూడా గ్రామంలో పొలంలో మీతో పాటు ఉండి మీ సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని సౌకర్యాలని అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టబోయే పనులను గ్రామ స్థాయిలో వివిధ ఉపాధి కల్పన పెద్ద ఎత్తున జరుగుతోందని, పది రకాల పనులలో రాష్ట్రంలోని వందరోజుల పని దినాల యాక్షన్ ప్లాన్ తో పోలిస్తే ఐదు అంశాలలో జిల్లా మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. అనంతరం శ్రీనివాస విద్యానికేతన్ బెలుగుప్ప రూ. 1,87,200/- సన్రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బెలుగుప్ప రూ. 65,501/-స్వాన్స్ క్లబ్ బెలుగుప్ప వారు రూ. 65,000/- విశ్వార్థ ఫౌండేషన్ ఉరవకొండ వారు రూ.82,000/-లు విజయవాడ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కులను అందజేశారు. అనంతరం రైతులకు మట్టి నమూనా పరీక్ష కార్డులను, రైతు క్రెడిట్ కార్డులను, ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులురెడ్డి, డిఎల్డిఓ శంకర్రావు, తహసిల్దార్ షర్మిల, సర్పంచ్ రామ కృష్ణమ్మ, జిల్లా మరియు గ్రామస్థాయి అధికారులు, టిడిపిప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో మేలు చేసి చూపించాం

### ఐదేళ్లలో వైసిపి వారు రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేశారు – క్లిష్ట పరిస్థితుల్లో కూడా మంచి పాలన అందిస్తున్నాం

### త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తాం.. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం సెప్టెంబర్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో మేలు చేసి చూపించామని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రంపేట పంచాయతీలో ఆయన విస్తృతంగా పర్యటించారు. అధికార యంత్రాంగం, టిడిపి నేతలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లా గత 100 రోజుల్లో చేసిన కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చారన్నారు. ఇలాంటి కష్ట సమయంలో కూడా కేవలం వంద రోజుల్లోనే తమ కూటమి ప్రభుత్వం అనేక హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. పింఛన్ మొత్తాల పెంపు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు ఏర్పాటు ఇలా చాలా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రైతులకు ఇవ్వాల్సిన నిధులు కూడా అందించామన్నారు. ఓవైపు వరదలు, మరోవైపు అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నడుపుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి కొనియాడారు.ఈ వంద రోజుల్లోనే అమరావతికి 15,000 కోట్లు, పోలవరానికి 12,500 కోట్ల రూపాయలు, చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. పంచాయతీల అభివృద్ధికి నిధులు కూడా విడుదల చేశారని ఆయన గుర్తు చేశారు. ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు.. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో ఎక్కువ భాగం అమలు చేశామని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం అర్బన్ తహసిల్దార్ హరికుమార్, రుద్రంపేట పంచాయితీ సెక్రటరీ మల్లికార్జున రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంగారామ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహ, మాజీ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, భక్తవత్సలం నాయుడు, పంచాయితి అధ్యక్షుడు ఎస్ఎమ్ భాష, నాగభూషణం, సుధాకర్, బోయపాటి బాలప్ప, కుమార్ నాయుడు, ఖాసిం, వద్దే వెంకటరాముడు, బూత్ ఇంచార్జ్ వెంకటరాముడు,ఐ.టి.డి.పి. నగర ఉపాధ్యక్షుడు ఉప్పర మహేశ్, సీనప్ప, నాగ, శివ, అంజి, ఉప్పర ఆది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కాదని చంద్రబాబు సమర్థవంతమైన పాలనకు పట్టం కట్టారు

### కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి సెప్టెంబర్ 20 మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనలోవిసిగివేసారిరాక్షసపాలన కాదని చంద్రబాబు సమర్థవంతమైన పాలనకు పట్టం కట్టారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కదిరి పట్టణంలోని 20వ వార్డులో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఇంటింటికి కరపత్రాలు అందించి ఆంధ్రప్రదేశ్ కు మంచి ప్రభుత్వం ఏర్పడి నూరు రోజులు అయిన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి వంద రోజు పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనలో చంద్రబాబు స్వార్థంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100% అమలు చేస్తామని రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబు నాయకత్వానికి



ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ జనసేన, భాజపా నాయకులు. తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి




**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా నూతన అధ్యక్షులుగా హనుమంతురాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుల్లాయిస్వామి, జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా నరసింహయాదవ్, సాయిస్వరూప, రాధాజ్యోతి, వెంకటనాయక్, ఆంజనేయులు, వంశీ మంజునాథ్, చందు వీరితోపాటు 21 మంది కార్యవర్గం 45 మంది కౌన్సిల్‌తో ఏఐఎస్ఎఫ్ నూతన జిల్లా కౌన్సిల్ను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు నారాయణస్వామి ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై జిల్లాలో సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసత గృహాల హాస్టల్లో సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామన్నారు. కస్తూర్బా గురుకుల పాఠశాలలో జిల్లాలో అర్ధాంతరంగా నిర్మాణంలో ఆగిపోయాయని, వాటిని ప్రారంభించేంత వరకు జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో 77 రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించేంతవరకు పోరాడుతామన్నారు. జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికలకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి, సిపిఐ జిల్లా పార్టీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరకొండ ప్రాంతంలో..



కరువు జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన కొండమీద రాయుని దేవరకొండ ప్రాంతంలో అటవీ శాఖ పర్యవేక్షణ వైఫల్యం కారణంగా వన్యప్రాణుల వేట సాగుతోంది. వన్యప్రాణుల పరిరక్షణ కోసం వాటి ప్రేమికులు ఓవైపు ఆరాటపడుతుంటే.. మరోవైపు వాటిని వేటాడి భక్షిస్తూ.. ఆ ప్రాంత పవిత్రతను నాశనం చేస్తున్నారు. బుక్కరాయ సముద్రం మండలం దేవరకొండ కొండ ప్రాంతంలో విరివిగా సంచరిస్తున్న మయూరాలు (నెమళ్లు), వానరములు (కోతులు) తదితర వన్యప్రాణులపై వేటగాళ్ల దాడులు నానాటికీ అధికమవుతున్నాయని జంతు, పక్షుల ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. ఇదే కొనసాగితే వాటి ఆనవాళ్లు లేకుండా పోతాయేమో.. అని విచారం వారిలో కనపడుతుంది.

# వన్యప్రాణుల వేట..

### కన్నెత్తి చూడని అటవీ శాఖ - భక్షించబడుతున్న అరుదైన జంతువులు

**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :**

బుక్కరాయసముద్రం మండలం దేవరకొండ కొండమీద రాయుడి దేవాలయం ఖ్యాతి గడించింది ఈ కొండలో సంచరిస్తున్న పశుపక్షాదులపై వేటగాళ్ల దాడి నానాటికి అధికమవుతుంది. చెరువు సమీపాన ఉండడంతోపాటు ఈ ప్రాంతంలో నీరు ఆహారం దొరకడంతో చాలా కాలం నుండి నెమళ్లు గుంపులు గుంపులుగా ఇక్కడ సంచరిస్తుంటాయి. వీటితోపాటు కోతులు వివిధ రకాల పక్షులు ఆవాసమున్నాయి. కొంతమంది యువకులు బృందంగా ఏర్పడి ప్రతిరోజు వాటికి ఆహారాన్ని అందిస్తుంటారు. నిత్యకృత్యంలో వారు దీనిని ఓ పనిగా పెట్టుకుని వాటికి ఆహారాన్ని పంపిణీ చేయడం ముచ్చట గొలుపుతుంది. ఈ జంతు ప్రేమికులు ఎలాంటి అంకితభావంతో పని చేస్తారంటే వాటికి ఆహరం అందించడమే కాకుండా ప్రమాదంలో గాయపడ్డ ప్రాణుల్ని కాపాడి చికిత్సల సైతం చేస్తుంటారు. వారు విజిల్ వేస్తే చాలు బిలబిలమంటూ కోతులు, కుక్కలు చుట్టూ చేరుతుంటాయి. రహదారికి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్న గుట్ట ప్రాంతాల్లో ఆహారాన్ని విసిరేస్తే నెమళ్లు వాటిని సంగ్రహిస్తాయి. వీరే కాకుండా దేవరకొండ శ్రీ కొండ మీద రాయుడి ఆలయాన్ని సందర్శించే భక్తులు ఇచ్చే పండ్లు ఫలహారాన్ని సైతం ఈ పక్షులు, జంతువులు భుజించడం పరిపాటే. వన్యప్రాణులని సంరక్షించడం ఒక యజ్ఞంగా భావించి వీరంతా వాటికి ఆహార అందించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటుంటే మరోవైపు వేటగాళ్లు వీటిని వేటాడి చంపుతున్నారు. అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు కొంతమంది ముఠాగా ఏర్పడి నెమళ్లు, కోతులు తదితర వాటిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. అందుకోసం ఓ తెగ బరితెగించి ఈ ప్రాణుల్ని ఒడిసి పట్టుకుంటున్నట్టు తెలిసింది ఈ విషయాన్ని సంబంధిత అధికార యంత్రాంగంలో కొంతమందికి తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరించడం గమనార్హం. మాకెందుకులే అన్నట్టుగా నిర్లిప్తంగా వ్యవహరించడం జంతు ప్రేమకుల్ని తీవ్ర మనస్తాపానికి గురిచేస్తోంది. వాటిని వేటాడే తెగగా చెప్పుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే చొరవ చూపకపోవడం విచారకరం.

**ఉన్నత వర్గాలకు ఫిర్యాదు చేస్తాం : జంతు ప్రేమికులు**

దేవరకొండ ప్రాంతంలో సంచరిస్తున్న వన్యప్రాణులపై దుర్మార్గుల దాడులు నానాటికి అధికమవుతున్నాయని జంతు ప్రేమికులు వాపోయారు. వీటిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారుల్ని వేడుకుంటున్నారు. అప్పటికి ఏ అధికారి స్పందించకపోతే.. ఈ అంశంపై ఉన్నతంగా ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఇదే కొనసాగితే కొన్ని వన్యప్రాణుల జాతి అంతరించిపోయే ప్రమాదం ఉందని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు.

## బీసీ సంక్షేమ సంఘంలో పలువురికి అవకాశం

### జిల్లా యువజన అధ్యక్షులుగా మనోజ్.. బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవ్..


డీకే రామలింగం


విజయకుమార్


విష్ణువర్ధన్


మనోజ్ కుమార్


కేశవ్ కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** బీసీ సంక్షేమ సంఘంలో పలువురికి చోటు కల్పించారు. శుక్రవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ నాగభూషణం అధ్యక్షతన పలువురిని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డీకే రామలింగయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధిగా విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్, జిల్లా యువజన అధ్యక్షులుగా మనోజ్‌కుమార్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా కేశవ కుమార్‌ల ను ఎంపిక చేస్తూ.. భాస్కర్‌బాబు, ఎస్ఆర్ నాగభూషణంలు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కూడా శ్రమించాలని, అలాగే ప్రతి గ్రామంలో బీసీలు పడుతున్న ఇబ్బందుల గురించి మనం తెలుసుకొని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. బీసీల హక్కుల సాధన కోసంల ఎందాకైనా పోరాడుతామన్నారు. ప్రతి గ్రామంలోనూ బీసీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు బోనాల రఫీ,బీసీ విద్యార్థి సంఘం నగర అధ్యక్షులు భరత్ యాదవ్, మనోహర్, సుధీర్, టింకు, పవన్ గౌడ్, శ్రీకాంత్, గురు, సంఘం నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.


జిల్లా అధ్యక్షులు భాస్కర్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించండి



**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం నార్పల మండలంలోని వివిధ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంవత్సరాల తరబడి రావాల్సిన బకాయిల కోసం ఉద్యోగులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిం దని విమర్శించారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు సంవత్సరాలు తరబడి పెండింగ్ లో పెట్టడం అన్యాయమన్నారు. తాము దాచుకున్న డబ్బు నుంచి పీఎఫ్ లోన్లు, ఏపీ జీఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్స్, ఆర్జిత సెలవుల నగదు చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. పిల్లల చదువులకు, ఇంటి నిర్మాణానికి, పిల్లల పెళ్లిళ్లకు దాచుకున్న డబ్బు ఉపయోగపడుతుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశ మిగిలిందని, సమయానికి అందకపోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వెంటనే ప్రభుత్వం దీర్ఘకాలిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ ప్రకటన ఆలస్యమవుతున్న నేపథ్యంలో వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, 117 జీవోను రద్దు చేయాలని, పని సర్దుబాటు అసంబద్దాలను తొలగించా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఓపెన్ స్కూల్స్ పోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్వామా ఇన్‌ఛార్జ్ పీడీ పి.విజయలక్ష్మి, ఫైనాన్స్ మేనేజర్ వెంకట్ నాయుడు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ రమణారెడ్డి, పర్యవేక్షకులు శైలజ, ఉద్యోగులు కలిసి పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. డ్వామాలో పని చేస్తున్న ఉద్యోగులలో ఎవరైనా పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుకోలేనివారు ఉంటే, అలాంటి వారిని ఏపీ ఓపెన్ స్కూల్స్‌లో జాయిన్ చేయించాలని ఏసి గోవిందనాయక్ కోరారు. ఇందుకు ఇంచార్జి పిడి, ఇతర అధికారులు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని తమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల అందరి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డ్వామా ఉద్యోగులు, ఏపీ ఓపెన్ స్కూల్ ఉద్యోగి ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారితో ఆటలు వద్దు

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



**కదిరి సెప్టెంబర్ 20 మనం న్యూస్:** ప్రపంచంలో ఎంతోప్రఖ్యాతిగాంచినటువంటి హిందూ దేవాలయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయం , శ్రీవారితో ఆటలు వద్దు అని ,శ్రీవారిని పవిత్రంగా పూజించాలని వారితో పెట్టుకున్న వాళ్ళు ,మాడి మసై పోతారని ధ్వజమెత్తారు.శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లేపు సోమ శేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్నటువంటి హిందూ సమాజం అందరూ కూడా ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ కల్తీ చేసినటువంటి, వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని అందుకు కారకులైన అప్పటి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డి, తర్వాత వచ్చిన చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వీరికి ఎలాంటి అర్హత లేదు. అర్హత లేనటువంటి వ్యక్తులను తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను పూర్తిగా నాశనం చేసి నారని , ఆదాయమే ధ్యేయంగా వారు పని చేశారని.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ఆరోపించారు. అదేవిధంగా గత పాలకుడు జగన్మోహన్ రెడ్డి తన సామాజిక వర్గానికి మాత్రమే టిటిడి అధికారాలు ఇచ్చి మిగతా సామాజిక వర్గాలను విస్మరించడం ఎంతో సిగ్గుచేటని ఇలాంటి వారిని శ్రీవారు భక్తులందరూ కూడా చీకొట్టినారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పై చెప్పి నటువంటి కార్యక్రమాలను పూర్తి చేసి మంచి ప్రభుత్వం అనిపించుకున్నారు .అది విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నెరవేరుస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పై అన్న క్యాంటీన్లు , ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్లు పెంపు,మెగాడీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ చేయడం. ఈ ప్రభుత్వం పూర్తి చేసిందని వారు తెలియజేశారు. గత పాలకులు విస్మరించిన ప్రతి కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి చేస్తుం దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటున్నారని తెలిపారు.

## డిఎచ్ పిఎస్ ఆధ్వర్యంలో అర్బన్ సిఐ రామారావుకు ఘన సన్మానం



**మడకశిర, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణ నూతన సిఐ ఎం. రామారావుకు డిఎచ్ పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్లు డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర అర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామారావు శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శలువాకప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర మండల వ్యాప్తంగా దళితుల సంఖ్య అధిక శాతంలో ఉన్నందున వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని సీఐను అభ్యర్థించడం జరిగిందన్నారు. మట్కా గుట్కా పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు విశేషంగా కృషి చేయాల్సిందిగా ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలాలప్ప, శ్రీనివాస్,రామాంజినప్ప,గోపి,మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మ్యాజిక్ స్లేట్స్ పంపిణీ



**ఓడి చెరువు,సెప్టెంబర్ 20, మనంన్యూస్:** మండలంలోని డబురువారిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు కమ్మల నాగరాజు మ్యాజిక్ స్లేట్స్ పంపిణీ చేశారు. తన కుమారుడు సాయి వినయ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు మ్యాజిక్స్ స్లేట్స్ పంపిణీ చేసినట్లు కమ్మల నాగరాజు చెప్పారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమౌళి మాట్లాడుతూ... సాఫ్ట్వేర్ గా పనిచేస్తున్న సాయి వినయ్ చిన్న వయసులోనే ఇలా సేవాభావం అలవర్చుకొని విద్యార్థులకు ఉపయోగకరమైన మ్యాజిక్స్ స్లేట్స్ ఇవ్వడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నాడు. గతంలోను సాయి వినయ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, అట్టలు, పెన్నులు తదితర వాటిని విద్యార్థులకు అందజేసినట్లు గుర్తు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాధా నాగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ చంద్ర, మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మడకశిర ఆర్టీసి డిపోలో స్వచ్ఛత హి సేవ

- డిఎం ఎన్ రామసుబ్బయ్య



**మడకశిర, సెప్టెంబర్20,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఏపీఎస్ఆర్టీసి బస్టాండ్, డిపో ఆవరణంలో పరిసరాలు, పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టినట్లు డిపో డిఎం నంద్యాల రామసుబ్బయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ఈ నెల 17నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో అందులో బాగంగానే శుక్రవారం రోజున మడకశిర డిపో బస్టాండు గ్యారేజీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. డిపో ఆవరణములో చెట్లు నాటి పరిశుభ్రమైన గాలి వాతావ రణము కొరకు పాటుపడవలసినదిగా డిఎం కోరారు.ఈ కార్యక్రమంలో డిపో గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## నాటిన చెట్లను సంరక్షించాలి



**రాప్తాడు, సెప్టెంబర్ 20, మనంన్యూస్:** గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నాటిన మొక్కలను ప్రజలందరూ సంరక్షించాలని సర్పంచ్ శశికళ పిలుపునిచ్చారు.శుక్రవారంచిన్మయినగర్‌లోమొక్కలునాటారు.సర్పంచ్ శశికళ మాట్లాడుతూ స్వచ్ఛ తాహి సేవ కార్యక్ర మంలో మొక్కలు నాటించామన్నారు. మొక్కలు సంరక్షిస్తేనే పచ్చదనం నిండుగా ఉండేందుకు సాధ్యమవుతుంది అన్నారు. ఎంపీడీవోసాల్మన్‌రాజు, ఈఓఆర్డి నరసింహారెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలసిన టిడిపి మండల నాయకులు

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్20 మనంన్యూస్:** మండల కేంద్రానికి తహసిల్దార్ గా విచ్చేసిన సురేష్ కుమార్‌ను తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనతహసీల్దార్‌ను కలసిన వారిలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు,మాజీఎంపీపీఅంకే అమరేంద్ర,ఏపీ శ్రీనివాసులు, ఎజ్జే శంకర్,మాజీ కన్వీనర్‌రామకృష్ణారెడ్డి,బసంపల్లి చెన్రాయుడు,వడ్డే దుర్గ తదితరులు కలిశారు.



## కమ్యూనిటీ భవనానికి 20 సెంట్లు స్థలాన్ని కేటాయించండి

**బెలుగుప్ప సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ను మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాయలసీమ అధ్యక్షులు ధనుంజయ, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రిషి వర్మ, కార్యదర్శి అశోక్, మధు, శంకరయ్య, లక్ష్మన్న, నాగరాజు,సీన, ఈశ్వరప్ప, విజయ్ కుమార్, తదితరులు ఆయనను కలవడం జరిగింది. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనకు మండల నాయి బ్రహ్మ ణ సంఘం నాయకులు వినతిపత్రం



ఇచ్చారు. అంతేకాకుండా భవన నిర్మాణానికి ఆర్థికంగా ఆదుకోవాలని వారు ఆయనను కోరడం ఎందుకు ఆయన సానుకూలంగా స్పందించట్లు వారు తెలిపారు.తమకు మండల కేంద్రంలో 20 సెంట్లు స్థలాన్ని నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ ఏర్పాటుకు కేటాయించాలని వారు కోరడం జరిగింది. మండల అలాగే నిర్మాణాని ఆర్థిక సహకారం అందించాలని వినతి పత్రం అందించి ,చిరు సన్మానం చేయడం జరిగింది. బెలుగుప్ప మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల కమిటీ సభ్యులు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ, మండల్ ప్రెసిడెంట్ మండల ప్రెసిడెంట్ ఋ సేంద్ర ,కార్యదర్శి అశోక్, మధు, శంకరయ్య, లక్ష్మన్న, నాగరాజు, శీన, ఈశ్వరప్ప, విజయ్ కుమార్ , మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## సర్వేయర్ పవన్ కళ్యాణ్ అకాల మృతి ఎంతో బాధాకరం

- మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు



**మడకశిర, సెప్టెంబర్20,మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సచివాలయం అసిస్టెంట్ సర్వేయర్‌మాలపవన్‌కళ్యాణ్ దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అకాల మృతి చెందడం ఎంతో బాధాకరమని మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కె. సుధాకర్, మద్దనకుంట ఈరన్న, డాక్టర్ తిప్పేస్వామిలు తమ సంతాపం వ్యక్తం చేసారు. యువ ఉద్యోగస్తులు, మంచికి మారుపేరైన పవన్ కళ్యాణ్ పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని వారు దేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. విద్యుత్ షాక్ ప్రమాదానికి గురైన అస్పత్రిలో చికిత్స పొందుతున్న మృతుని తల్లి నాగమ్మ ఆ దేవుడి కృపతో త్వరగా సంపూర్ణ ఆరోగ్యావంతంగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## నేడు ఓడి చెరువు మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన



**ఓడి చెరువు, సెప్టెంబర్ 20, మనంన్యూస్:** టీడీపీ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్ర మంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్లపల్లి పంచాయతీ లో శనివారం (నేడు) నిర్వహించే ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేపల్లెసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా ఉదయం10గంటలకుహాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జన సేన ,బిజెపి నాయకులు హాజరుకానున్నారు. దయచేసి ఈ కార్యక్ర మానికి మండల అధికారులు, ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, టీడీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులుహాజరు కావాలని మనవి.

# టీడీపీ ది పేదల సంక్షేమం...మాది జవాబుదారీ ప్రభుత్వం

## ప్రభుత్వం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**ఆమడగూరు సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** టీడీపీ ది పేదల సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అమడగూరు మండలం పూల కుంట్లపల్లి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కలసి ప్రారంభించారు. ముందుగా ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా బోధించారు. పాఠశాలకు సక్రమంగా హాజరుకావాలని అందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగం పొంది సమాజాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం ఆమడ గూరు మండలం పూల కుంట్ల పల్లి పంచాయతీ నుంచి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు రూ. 3000 నుంచి ఒకే సారి రూ.4000 లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. పుట్టపర్తి లో అన్న క్యాంటీన్ ను ప్రారంభించినట్లు గుర్తు చేశారు. పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు. వెనుకబడిన సత్యసాయి జిల్లా లో కీయా వంటి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమ రావడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పుణ్యమే అన్నారు.అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమడ గూరు మండలానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని, ఇందులో 1 కోటి మంజూరు చెసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గ్రామానికి శ్మశానం ,త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



**జగన్ పాలనలో ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితి : మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్ల లో సాగిందని అన్నారు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని ప్లాన్ వేశాడు. అది ఎన్నికల్లో పూర్తిగా బెడిసి కొట్టి ప్రజలు వైసిపి నీ తరిమి కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మాజీ మంత్రి కోరారు. అనంతరం పూలకుంట్లపల్లి పంచాయతీ లో రూ.13 లక్షలతో సీసీ రోడ్లు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథ రెడ్డి, ఎంపిడిఓ మునెప్ప , పీఆర్ ఇంజనీర్ గుప్తా, సర్పంచ్ , టీడీపీ నాయకులు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ కృష్ణమూర్తి, మాజీ. జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలే నాయక్, మాజీ సర్పంచ్ కాంతమ్మ ,రామనాయక్ ,కృష్ణారెడ్డి, రాజా రెడ్డి , నంజప్ప ,అధి కారులు ,టీడీపీ ,జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు పూలకుంట్లపల్లిలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. చిన్నారులకు అన్న ప్రయసం చేశారు.

# విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ

## శ్రీ రామకృష్ణా విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్




**అమడగూరు సెప్టెంబర్ 20 మనంన్యూస్** : మండల కేంద్రం లోని మహమ్మదాబాద్ గ్రామంలో శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు విజయవాడ వరద బాధితు ల కోసం విరాళాలు సేకరించారు కరస్పాండెంట్ కే. భారతి మాట్లాడుతూ వరద బాధితుల కోసం తమ వంతు సహాయంగా 9600 సీఎం రిలీఫ్ ఫండ్ పంపినట్లు తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే. భారతి, కే, తుమ్మలప్ప,విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అనంతలో గుంతల రోడ్లకు మోక్షం

## మరమ్మతులు చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం సెప్టెంబర్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం నియోజకవర్గం పరిధిలో జాతీయ రహదారి ప్రక్కన 80 అడుగుల రోడ్డుగుంతలమయంగాఉండడం,నిత్యంప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్య తెలిసిన వెంటనే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. శుక్రవారం రోడ్డును బాగు చేయించారు.గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేయిం చారు.ఇందుకు వాహనదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్న క్యాంటీన్లకు తొలరోజే విరాళాలు

## అమృత ఇన్ ఫ్రా టీమ్ ఒక లక్ష, టీడీపి నేత రాఘవేంద్ర చౌదరి రు.50వేలు విరాళాలు – ఎమ్మెల్యే దగ్గుపాటికి చెక్కులు అందజేత



**అనంతపురం సెప్టెంబర్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలో మూడు చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభించిన తొలిరోజే దాతల నుండి విరాళాలు వచ్చాయి. నారాయణపురం పంచాయతీకి చెందిన అమృత ఇన్ ఫ్రా సంస్థ నిర్వాకులు సోముల నాగరాజు, అతని మిత్ర బృందం బత్తల రాజగోపాల్, రామకృష్ణ, సురేష్, రామాంజనేయులు, సుబ్బయ్య, గణేష్ సాయిరాం, అమర్నాథ్ లు కలసి రు.లక్ష విరాళమిచ్చారు. అలాగే నగరానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రాఘవేంద్ర చౌదరి రు.50వేలు విరాళమిచ్చారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు వారు చెక్కులు అందజేశారు. తొలిరోజే విరాళాలు అందజేసిన దాతల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. ఈ సందర్భంగా సోముల నాగరాజు, రాఘవేంద్ర చౌదరిలు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలన్న మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో మూడు అన్నా క్యాంటీన్ లను ప్రారంభించడం జరిగిందన్నారు.ఇందుకు తమ వంతుగా సాయంగా విరాళం ఇచ్చినట్టు చెప్పారు. ఇందుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దాతలను ఆదర్శంగా తీసుకొని నగరానికి చెందిన వ్యాపారులు, ఇతర వర్గాల వారు స్పందించి అన్న క్యాంటీన్లకు విరాళాలు అందిస్తే మరిన్ని అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయవచ్చన్నారు. తద్వారా పేదల ఆకలి తీర్చవచ్చున్నారు. ఇది చాలా మంచి కార్యక్రమన్నారు.కనుక దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి అభినందనలు

**బొమ్మనహాల్ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాకెట్ల మధుసూదన్ రెడ్డిని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ పిసిసి డెలిగేట్ సభ్యుడు కోరి నాగరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాల్వతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులను కలుపుకుని పార్టీని మరింత బలోపేతంచేయాలనికోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్‌పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టింబక్టు , మహాశక్తి సమైక్య ఆధ్వర్యంలో లీగల్ క్యాంప్

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** టింబట్టు కలెక్టివ్ ఆర్థిక సహకా రంతో మహాశక్తి సమైక్య ఆధ్వర్యంలో ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలు అశ్వత్తమ్మ కార్య నిర్వహణ అధికారి కవిత ఆధ్వర్యంలో సికేపల్లి మండలం గొల్లవాండ్లపల్లి గ్రామంలో ఆదిశక్తి సొసైటీ ఉచిత న్యాయ సేవా సదస్సు నిర్వహించగాఅందులోముఖ్యంగా బాల్య వివాహాలు, త్రాగటం వల్ల మహిళలు గృహహింసకు గురవుతున్నారని, ఆదిశక్తి సొసైటీ సిబ్బంది నాటిక రూపంలో పాల్గొన్న మహిళలకు అవగాహన కల్పించారు, చట్టాలపై అవగాహన కల్పిస్తూ హింసకుగురవుతున్నప్రతిమహిళాచట్టంద్వారాహింసనుఏవిధంగా తగ్గించుకోవాలి అని పాల్గొన్న అతిధులు తెలియజేయగా పాల్గొన్న మహిళలు వారిభావాలనువ్యక్తపరిచారు.ఇందులోముఖ్యంగాసీఈఓశ్రీకవిత,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గౌరీ,అసోసియేట్‌పావని,రామగిరిమహిళాశక్తిసొసైటీసీఈవోకాంచన, కొత్త చెరువు,పుట్టపర్తిమండలంసీఈఓజ్ఞానేశ్వరిటీం సభ్యులు పాల్గొనడం జరిగింది.



# ఇది మోసకారి ప్రభుత్వం




- కూటమి పాలనలో సంక్షేమ పథకాలన్నీ రద్దు
- చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర వంటి పథకాలు రద్దు చేసినందుకు ఇది మంచి ప్రభుత్వమా?
- సూపర్ సిక్స్ హామీల ఊసే ఎత్తని చంద్రబాబు
- తల్లికి వందనం లేదు కానీ, నాన్నకు ఇంధనం రెడీ
- రూ.99 కే క్వార్టర్ మందు ఇస్తామంటూ ఇంటింటికీ వెళ్లి చెబుతారా?
- వంద రోజుల పాలనలో అభివృద్ధి వెనక్కు.. అవినీతి ముందుకు..!
- ఖరీఫ్ ముగుస్తున్నా..రబీ ప్రారంభమవుతున్నా పెట్టుబడి సాయమేదీ?
- పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను కూడా పెట్టలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం
- జిల్లాలో ఎక్కడ చూసినా మట్టి, ఇసుక దోపిడీ
- అవినీతిపై సాక్షాత్తూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులే రోడ్డెక్కుతున్నారు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురం, సెప్టెంబర్ 20, మనం న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, ఇది మోసకారి ప్రభుత్వం అంటూ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. వంద రోజుల పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు వెళితే.. అవినీతి మూడు అడుగులు ముందుకొచ్చిందని విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడారు. కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనా వైఫల్యాలను ఎండగట్టారు. ఆయన ఏమన్నారంటే.. "కొత్త ప్రభుత్వానికి ఐదారు నెలలు సమయం ఇవ్వాలని అనుకున్నాం. కానీ 100 రోజులుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలనే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం. జర్మనీ నియంత హిట్లర్ వద్ద గోబెల్స్ అని మంత్రి ఉండేవాడు. అపద్ధాలను నిజాలుగా, నిజాలను అపద్ధాలుగా ప్రచారం చేసేవాడు. ఈ రోజు గోబెల్స్‌కు మించిపోయేలా కూటమి ప్రభుత్వం తీరు ఉంది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఖజానాలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఉంది. అయినా ఆ రోజు మేం రూ.2.27 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశాం. ఈ రోజు కూటమి అధికారంలోకి వచ్చేనాటికి ఖజానాలో రూ.7 వేల కోట్లు ఉంది. అయినా ఈ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేకపోయింది. బహుశా దేశ చరిత్రలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టకుండా ఉన్న ప్రభుత్వం ఇది మాత్రమే. చంద్రబాబు ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి వస్తుందన్న కారణంతోనే పూర్తి బడ్జెట్ పెట్టలేదు. ఈ రోజు 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు. అసలు ఏం చేశారని ఈ ప్రభుత్వం మంచిది? ఖరీఫ్ సీజన్ 10 రోజుల్లో ముగుస్తుంది. గత ఏడాది రాష్ట్రమంతా కరువు పరిస్థితి. ప్రాజెక్టుల్లో నీళ్లు లేవు. ఈ ఏడాది రైతులు అప్పు చేసి పంట సాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే రైతులకు పెట్టుబడి సాయం అందించాం. కానీ ఈ రోజు రూ.20 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు అసలు పట్టించుకోలేదు. ఏరుదాటే వరకు ఓడ మల్లప్ప.. ఏరు దాటాక బోడి మల్లప్ప అనే నైజం చంద్రబాబుది. అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ గురించి పట్టించుకోవడం లేదు. కేవలం పింఛన్లు మాత్రమే ఇస్తున్నారు. గతంలో జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో రూ.15 వేలు ఇచ్చింది. 2019లో ప్రభుత్వం ఏర్పడ్డాక అదే విద్యా సంవత్సరంలోనే అమ్మ ఒడి నిధులు ఇచ్చాం. ఆ తర్వాత ప్రతి ఏటా అకడమిక్ ఇయర్ ప్రారంభంలో జూన్‌లో వేసుకుంటూ వచ్చాం. జగన్ సీఎంగా ఉండి ఉంటే ఇవాళ అమ్మ ఒడి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది అమ్మ ఒడి ఇవ్వలేం అని లోకేష్ ప్రకటించారు. అమ్మ ఒడి పథకానికి తల్లికి వందనం అని పేరు మార్చారు. ఈ రోజు తల్లికి వందనం ఇవ్వలేరు గానీ నాన్నకు ఇంధనం ఇవ్వడానికి రెడీ అయ్యారు. రూ.99 కే క్వార్టర్ మందు ఇస్తారంట..! ఇదే విషయాన్ని కూటమి ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి చెప్పగలరా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు వైసీపీ పాలనలో చేయూత పథకం కింద ఏటా రూ.18750 అందజేశాం. ఈ రోజు ఆ పథకాన్ని రద్దు చేశారు. అందుకోసం ఈ ప్రభుత్వం మంచిదా? ఈబీసీ నేస్తం కింద రూ.15 వేలు, కాపు నేస్తం కింద రూ.15 వేలు, వాహనమిత్ర పథకం కింద రూ.10 వేలు ఏటా ఇచ్చాం. ఈ పథకాలన్నీ ఇప్పుడు రద్దు చేసినందుకు ఈ ప్రభుత్వం మంచిదా? ఈ పథకాలన్నీ మీకు మేలు చేయడం కోసమే రద్దు చేశామని ప్రజలకు చెప్పగలరా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్‌ను రూ.4 వేలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు ఈ హామీ ఊసే ఎత్తడం లేదు. ఉచిత బస్సు అన్నారు. అదీ అమలు చేయ లేదు. ఇంకా ఏ ముఖం పెట్టుకుని జనంలోకి వెళ్తారు? ఈ జిల్లాలో కరువు నెలకొంది. 58 రోజుల పాటు చుక్కనీరు పడలేదు. జూన్‌లో వేసిన పంట పోయింది. అయినా కరువు గురించి ఏ ఒక్కరూ మాట్లాడడం లేదు. విజయవాడలో వచ్చిన వరద దురదృష్టకరం. అందరూ స్పందించాల్సిందే. కానీ అక్కడ వరదను చూపించి ఇక్కడ కరువును విస్మరిస్తే ఎలా? జిల్లా గురించి అన్ని విషయాలు తెలిసిన వాళ్లు కూడా మౌనం వహిస్తున్నారు. అక్టోబర్ నుంచి రబీ సీజన్ ప్రారంభమవుతోంది. రైతులకు మంచి చేద్దామా అన్న ఆలోచన చంద్రబాబుతో సహా ఎవరికీ రాకపోవడం బాధాకరం. రాయలసీమలో వర్షాలు లేకపోయినా నెల ముందుగానే శ్రీశైలం ప్రాజెక్ట్ నిండింది. కానీ 20 రోజు లు హంద్రీనీవాకు నీరు వదల్లేదు. 3850 క్యూసెక్కులు రావాల్సి ఉంటే 2200 క్యూసెక్కులు మాత్రమే వస్తున్న పరిస్థితి ఉంది. నాలుగు పంపులు మాత్రమే ఆడుతు న్నాయి. కర్నూలు వద్ద టీడీపీ నాయకుడు ఎన్‌హెచ్ పనులు చేస్తున్న కారణంగా కేవలం 1350 క్యూసెక్కులకే పరిమితం అవుతున్నా కలెక్టర్ నుంచి ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లా డడం లేదు. ఇక తుంగభద్ర నుంచి 2400 క్యూసెక్కులు రావాల్సి ఉండగా బార్డర్‌లో 1800 క్యూసెక్కుల కంటే డ్రా చేయని పరిస్థితి ఉంది. కానీ ఇప్పటికే 9 టీసీఎంలు డ్రా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. హెచ్‌ఎల్ఎంసీకి 1.1 టీఎంసీ వాడుకున్నట్లు అధికారికంగా చెబుతున్నారు. పీఏబీఆర్‌లో 2.3 టీఎంసీ నిల్వ ఉంది. ఎంపీఆర్‌లో 1.5 టీఎంసీ మాత్రమే ఉంది. తుంగభద్ర నుంచి నీరు రాకముందే పీఏబీఆర్‌లో 0.6 టీఎంసీ ఉండేది. దాంతో కలిసి ఇప్పుడు పీఏబీఆర్‌లో 2.3 టీఎంసీల అయ్యింది. గతంలోనే ఎంపీఆర్‌లో కూడా 0.2 టీఎంసీ వరకు ఉండేది. మిగతా నీరు ఏమయ్యాయని అడిగితే బార్డర్‌లోనే 1.5 టీఎంసీ ఆవిరి అయిపోయాయని అధికారికంగానే చెబుతున్నారు. అంతా అగమ్యగోచరంగా మారిపోయింది. ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశంలో 10 టీఎంసీ కేసీ కెనాల్ డైవర్షన్ ఎలా తీసుకోవాలన్న చర్చ జరగలేదు. శింగనమల, రాప్తాడు, మడకశిర, పెనుకొండ, అనంతపురం రూరల్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఉంది. రెండు నెలలుగా సౌత్, నార్త్ కెనాల్‌కు నీరు ఇవ్వలేదు. జిల్లా రైతాంగం పరిస్థితి దారుణంగా ఉంది. సాక్షాత్తూ టీడీపీకి చెందిన ప్రజాప్రతినిధులు కూడా తాము చేతగాని పరిస్థితిలో ఉన్నామని అంటున్నారు. ఇంతకంటే సిగ్గు చేటు ఒకటి ఉంటుందా? ఐఏబీ మీటింగ్‌కు ముందే ఒక సమీక్ష చేసుకుని ఉంటే బాగుండేది. కూటమి అధికారంలోకి వచ్చాక జిల్లాలో మట్టి, ఇసుక దోపిడీ జరుగుతోంది. ఈ విషయాన్ని స్వయంగా ఎమ్మెల్యేలే చెబుతున్నారు. పోలీస్ స్టేషన్ల వద్ద ధర్నా చేశారు. ఉచిత ఇసుక పేరుతో గడిచిన మూడు నెలల్లో దోపిడీ చేశారు. నియోజకవర్గాల్లో వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా తీసుకోవడం లేదు. ఏకంగా ఊరు విడిచిపోండని చెప్పే దుస్థితిలో పోలీస్ వ్యవస్థ ఉంది. శాంతిభద్రతలు లోపించాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రైవేట్ సైన్యాలను పెట్టుకుని వసూళ్లు చేస్తున్నారని అదే పార్టీకి చెందిన వాళ్లు చివరకు ఎస్పీకి వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. కూటమి నేతలు దోపిడీ చేయడమే లక్ష్యంగా వెళ్తున్నారు. ఈ వంద రోజుల కూటమి పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు. అవినీతి మూడు అడుగులు ముందుకు వచ్చింది. ఎలా సంపాదించుకోవాలన్న ఆలోచనే ప్రజాప్రతినిధుల్లో ఉంది. జిల్లాలో అనేక లాడ్జిలు జూద కేంద్రాలుగా మారిపో యాయి. నియోజకవర్గాల్లో పేకాట స్థావరాలు వెలుస్తు న్నాయి. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలోనే ఈతంతు జరుగుతోంది. అడుగడుగునా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇక మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా "తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం. కోట్ల మంది భక్తుల మనోభావాలను చంద్ర బాబు దెబ్బతీస్తున్నారు. లడ్డూల విషయం చంద్రబాబు ఒక మాట... ఈవో శ్యామలరావు మరో మాట మాట్లా డుతున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి రిపోర్టుల గురించి మాట్లాడడం ఏంది? లడ్డూల పై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి" అని అనంత తెలిపారు.

## పవన్ కళ్యాణ్ అకాల మృతితో కడసారిగా చూసేందుకు భారీ జనం

### తోటి ఉద్యోగస్తులు స్నేహితులు అధికారులు కన్నీటి వీడ్కోలు - నివాళు అర్పించిన అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు

**అమరాపురం, సెప్టెంబర్ 20, మనంన్యూస్:** అమరాపురం మండలం, తమ్మడేపల్లి గ్రామానికి చెందిన సచివాలయం అసిస్టెంట్ సర్వేయర్ పవన్ కళ్యాణ్ గురువారం సాయంత్రం విద్యుత్ షాక్ కు గురై అకాల మరణం చెందిన విషయం తెల్సిందే. దళిత వర్గానికి చెందిన మాల పవన్ కళ్యాణ్ ను కడసారిగా చూసేందుకు శుక్రవారం తోటి ఉద్యోగస్తులు, మండలంలోని సచివాలయం సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సిబ్బంది, భారీ ఎత్తున ప్రజలు తరలి రావడంతో తమ్మడేపల్లి జనసంద్ర మైంది. మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొని పవన్ పార్తివదేహానికి పూలమాలలువేసి ఘననివా ళులుఅర్పించారు. పవన్ కళ్యాణ్ పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆ భగవం తుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను



పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన నివాసంలో గురువారం సాయంత్రం జరిగిన విద్యుత్ షాక్ గురై సర్వేయర్ పవన్ మరణించగా తల్లి నాగమ్మ కరెంట్ షాక్‌కు గురై ఆమె కాలు విరగడంతో హిందూపురం అస్పత్రిలో చికిత్స పొందు తుంది. మృతుని అన్న మధుసూదన్ నిరుద్యోగ వంతుడు, ఒక అక్క, ఒక చెల్లి ఉన్నారు. పేద కుటుంబంలో జన్మించి తండ్రి లేకపోయినప్పటికి మృతుడు అన్నదమ్ములు ఇద్దరు బాగా కష్టపడి మంచి చదువులు అభ్యశించి పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి విద్యుత్ షాక్ తో అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం బాధలు అంతాఇంతా కాదు. మృతిని స్వగ్రామమైన తమ్మడేపల్లిలో శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలను నిర్వహించారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వం స్పందించి అనాథగా మిగిలిన ఆపేద కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదు కోవాల్సిందిగా గ్రామస్తులు, యావత్తు ప్రజలుకోరారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్, ఎంపిడిఓ, ఇఓఆర్డీ, రెవెన్యూ, పంచా యతీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది, మండలంలోని అసిస్టెంట్ సర్వేయర్లు, సర్పంచులు గిరిజమ్మసదానందేగౌడ, నాగమ ణిహితేంద్ర, ఎం. వాగేష్, టిడిపి మండల మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మిత్రులు, స్నేహి తులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ధరలతో సినిమా థియేటర్ క్యాంటీన్ల దోపిడీ

**ధర్మవరం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** అధిక ధరలతో సినిమా థియేటర్ల క్యాంటీన్ల వారు దోపిడీ చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు ధర్మవరం రెవిన్యూ దివిజినల్ అధికారికి పిర్యాదు చేశారు. శుక్రవారం వారు స్థానిక ఆర్‌డిఓను కలసి పట్టణంలోని పలు సినిమా థియేటర్లలో క్యాంటీన్‌ల వారు ఇష్టారాజ్యాంగ వ్యవహారి స్తున్నారని ప్రతి వస్తువు ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారన్నారు. 2 లీటర్ల కూల్ డ్రింక్ బాటిల్ బయట దుకాణాల్లో 80-90 రూపాయలు ఉండగా సినిమా థియేటర్‌లోని షాపుల వారు రూ.300 నుంచి 400 వరకు అమ్ముతున్నారన్నారు. అదేవిదంగా సమోసా బయటదుకాణాల్లో ఒక్కొక్కటి 10 రూపాయలు ఉండగా సినిమా థియేటర్‌లో 2 సమోసాలకి 50 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే బయట దుకాణాల్లో ఒక ఎగ్ పఫ్ రూ 20 ఉండగా సినిమాహాల్లో రూ.50, ఒక చిప్స్ ప్యాకెట్ బయట దుకాణాల్లో 10 రూపాయలు ఉండగా సినిమా హాల్లో 1 చిప్స్ ప్యాకెట్ 50 రూపాయలకు విక్రయిస్తున్నా



న్నారు. ధరలు అధికమే కాక క్యాంటీన్లో శు భ్రంగా కూడా ఉండడం లేదన్నారు. ఆహార పదార్థలు నాణ్యతగా ఉండవన్నారు. కనుక తక్షణమే పట్టణంలోని సినిమా థియేటర్ల కాంటీన్లు, దుకాణాల వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆర్‌డిఓకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ నియోజవర్గ నాయకులు సుకృత్, అధ్యక్ష కార్యదర్శులు స్వామి, దినేష్, ఉపాధ్య క్షులు కార్తీక్, సహాయ కార్యదర్శులు సాయి కిరణ్, నవీన్, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధంగా బదిలీలు జరిగేలా చూడండి

– జిల్లా కలెక్టర్‌కు పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య విన్నపం



**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య తరపున జిల్లా కలెక్టర్ ను బెలుగుప్ప మండలం రాం సాగరం గ్రామ పంచాయతీ లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య కలిసింది. బదిలీలు విషయం పైన ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది, ప్రతి గ్రామ పంచాయతీ కి ఒక పంచాయితీ కార్యదర్శినీ నియమిం చాలని ప్రతి పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేసి బదిలీలు చేపట్టాలని కోరడమైనది. అలాగే గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 ల పంచాయతీ కార్యదర్శులకు పూర్తిగా పిల్ చేసిన తరవాత గ్రేడ్ 4లో మిగిలి ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ లకు సచివాలయం కార్యదర్శులు (గ్రేడ్ 5) అయినటువంటి వారిని మిగతా గ్రామ పంచాయతీ లలో నియ మించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రవి కుమార్, గోపాల్, వెంకటేష్, జగదీష్, పాండు, ఉమ శంకర్, ఉమా దేవి,శ్రీరాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్‌కు విరాళం




**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** సికేపల్లి మండల కేంద్రానికి చెందిన శీలా అశ్వర్థ నారాయణ కూతురు టీచర్ కీర్తిశేషులు శ్రీమతి ఉషా రాణి జ్ఞాపకార్థంతో ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డేకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తన వంతు సహాయముగా 10000 రూపాయలు ప్రధానో పాధ్యాయులకు అందిస్తున్న సందర్భంగా శుక్రవారం నుంచి మండల స్థాయి క్రీడలు జరుగుతున్న సందర్భంగా తమ వంతు సహాయముగా శీల అశ్వత్థ నారాయణకు సేలవాలతో సన్మానించడం జరిగింది.

# పచ్చదనం పరిశుభ్రత తోనే మంచి ఆరోగ్యం లభిస్తుంది..

ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

**ధర్మవరం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** పచ్చదనము పరిశుభ్రత తోనే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నాలుగవ రోజు స్వచ్ఛతా హి సేవా ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు నడుమ పచ్చదనం పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయటం జరిగింది. కార్యక్రమానికి ఉద్దేసించి కలశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతు ప్రతిజ్ఞ సారాంశనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా. త్రివేణి,డాక్టర్బి.గోపాల్‌నాయక్,ఎ.కిరణ్‌కుమార్ఎస్.పావని,యం భూవనే శ్వరి,పుష్పవతి,బి.ఆనంద్, వి.హైమవతి, వై తాహిర్ అలీ ..తదితర అధ్యాపక, అధ్యాప కేతర బృందం , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముగిసిన జిల్లాస్థాయి కుస్తీ పోటీలు



**పామిడి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలలో జూనియర్ కళాశాల అంబేద్కర్ భవన్ నందు స్కూల్ గేమ్స్ అండర్-19,విభాగంలో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు బాల,బాలికలకు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు వివిధ మండ లాల నుంచి పాల్గొనడం జరిగింది. అండర్-19 బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో1) .వై మాలిని కేఎస్ఆర్ జూనియర్ కాలేజ్. 2)మైత్రి ఏపీ మోడల్ స్కూల్ పామిడి. 3) జి .మౌనిక ఏపీ మోడల్ స్కూల్ పామిడి . 4)కే శ్రావణి ఏపీ మోడల్ స్కూల్ 5) బి .శృతి టిసిజి హెచ్ ఎస్ పామిడి. 6)హెచ్. చంద్రకళ టిసి జి హెచ్ ఎస్ పామిడి. 7) ఎస్. స్పందన కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ అనంతపురం. బి మానస టిసిజిహెచ్ ఎస్ వీరు పాల్గొనడం జరిగింది .అండర్-19 కుస్తీ బాలుర ఫ్రీ స్టైల్‌విభాగంలో 1) టి ప్రవీణ్ నారా యణ జూనియర్ కాలేజ్ అనంతపురం.2) ఎస్ .ఎం.డి దావూద్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.3)ఎస్ .మల్లికార్జున టి సి గవర్నమెంట్ హై స్కూల్ 4)ఎం .కార్తీక్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.5) పి .రోషన్ ఖాన్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి.6) ఎం. డి .గౌస్ ఎస్ ఎస్ బి ఎన్ జూనియర్ కాలేజ్ అనంతపురం. 7) బి. శాంతి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పామిడి.8).బి యశ్వంత్ ఎం జె పి జూనియర్ కాలేజ్ లేపాక్షి. 9)వై.పి రంగస్వామి ఎస్ఎస్‌బి అండర్-19 గ్రీకో రోమన్ కుస్తీ బాలుర విభాగంలో1) కే మధు టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. 2)సి .సంతోష్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. 3)జి .అన్వర్ టి సి గవర్నమెంట్ హై స్కూల్ పామిడి. ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకారులు నెక్ట్స్ మంత్ మూడవ తేదీనుంచిఐదవతేదీ వరకు కృష్ణాజిల్లా ,నున్న జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పాల్గొంటారు. ఈ జిల్లా స్థాయి కుస్తీ పోటీలకు. లిడిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ కుస్తీ కోచ్ ఎన్. రాఘువేంద్ర,అండర్ 19 స్కూల్ గేమ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ ,మరియు గవర్నమెంట్ హై స్కూల్ పిడి నాగరాజు , మరియు రామకృష్ణ , మరియు ఏపీ మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నరేష్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# విజయవాడ వరద బాధితులకు టమోటా మండి యాజమానుల విరాళం

రు.5 లక్షల చెక్కును – అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి అందజేత



**అనంతపురం సెప్టెంబర్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు ఇచ్చేవారు మరి కొంతమంది ముందుకు వస్తున్నారు. తాజాగా అనంతపురంకు చెందిన ఏఎన్ఆర్ టమోటా మండి గురు, సెవెన్ హిల్స్ టమోటా మండి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకుడు మణికంఠ బాబులు ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. శుక్రవారం వీరంతా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కలిసి చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా టమోటా మండి యజమానులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఇందుపై టమోటా మండి యజమానులు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కష్టాలు చూసి తాము ఈ సాయం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గు పాటి మాట్లాడుతూ నగరానికి చెందిన వ్యాపారులు ఇతరవర్గాలవారువరద బాధితులను ఆదుకు నేం దుకుముందుకురావాలనిపిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం తరఫున బాధితులకు సాయం ప్రకటిం చామన్నారు. దాతలు మరింత మంది ముందుకు వస్తే ఇంకా సాయం అందే అవకాశం ఉందన్నారు.

# ఇరిగేషన్ కెనాల్‌ను మరమ్మత్తు చేసిన మంత్రి సిబ్బంది.. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**ధర్మవరం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ప్రజలకు సమస్యగా మారిన పట్టణంలోని వరలక్ష్మి థియేటర్ వెనక ఉన్న ఇరిగేషన్ కెనాల్ సమస్యపై స్పందించిన మంత్రి సిబ్బంది ఎట్టకేలకు దాన్ని మరమ్మతు చేయించారు. ఇందుకు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కెనాల్ చిన్నదిగా ఉండడం వలన వర్షపు నీరు,డ్రైనేజీ నీరు వీధుల్లో ప్రవహిస్తుంది.ఈ కాలువను మరమ్మత్తు చేయాలని అక్కడి ప్రజలు గతంలో ఆందోళనలు చేయడం జరిగింది. సమస్యను గుర్తించిన రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ సిబ్బంది కెనాల్ ఎత్తు వెడల్పులను పెంచే దిశగా చర్యలు చేపట్టారు. ఇటీవల వారు మునిసిపల్ కమీషనర్‌తో కలిసి ప్రదేశాన్ని పరిశీలించి, కెనాల్ మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు.ఈ పనులకు అంగీకరించిన ప్రభుత్వం, కెనాల్ పనులను ప్రారంభించింది. పనులు పూర్తి అయిన తరువాత శుక్రవారం మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్, సిబ్బంది అక్కడికి చేరుకొని పరిశీలన చేశారు.పనులు సమర్థవంతంగా పూర్తి కావడంతో తమ కష్టాలుగట్టేక్కాయ్యంటూఅక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రిసత్యాకుమార్,ఆయనసిబ్బందికి ప్రజలు అభినందనలు తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం

టిడిపి కూటమి నాయకులు




**ధర్మవరం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ధర్మవరం ఎన్డీఏ కూటమి నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డులలో టిడిపి కూటమి నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఎన్డీఏ ప్రభు త్వంతో వచ్చిన మంచి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మున్సిపల్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహి ంచిన తర్వాత గోడ పత్రికలు విడుదల చేశారు. అనంతరం కార్యాలయ గోడల పై ఇది మంచి ప్రభుత్వమని స్టిక్కర్లు అతికించారు. అనంతరం ఎన్ డి ఎ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ ఇన్చార్జ్ హరీష్, టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పట్టణ దేశం అధ్యక్షులు పరిసే సుధాకర్, బిజెపి నాయకులుఅంబటిసతీష్,డోలారాజారెడ్డిలుమాట్లాడుతూ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ వంద రోజుల్లో జరిగిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనువివరించారు.ప్రభుత్వ సేవలను తెలియజేసారు. అంతేకాక మంచి ప్రభుత్వంఅందించినఫలితాలనుప్రోత్సహించడంతమప్రధాన ఉద్దేశ్యమన్నారు.

# దులీప్‌ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లను తిలకించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం నగరం లోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరి రౌండ్‌కు సంబంధించి ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ లు తిలకించారు. శుక్రవారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను ముందుగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని గ్రూప్ ఫోటో దిగారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యాచ్ ల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిం దని ఏసీఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మాంఛోఫెర్రర్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.. అనంతరం కాసేపు ఏ గ్రౌండ్ లో ఇండియా ఏ, సీ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు తిలకించారు. కార్యక్రమంలో అనంత పురం ఆర్డీవో వసంత బాబు, ఏపీసీఏ ప్రెసిడెంట్ ప్రకాష్ రెడ్డి, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, రంజీ క్రికెటర్ షాబుద్దీన్, డిఎస్డిఓ షఫీ, తహసిల్దార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెను ప్రగతిబాట పట్టిస్తున్న గొప్ప సిఎం చంద్రబాబు నాయుడు

– వ్యవస్థలను నాశనం చేసిన వ్యక్తి జగన్‌కు ప్రజలు బాగానే గుణపాఠం నేర్పారు – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** ప్రతి గ్రామాల్లో ప్రగతి బాటలో నడిపిస్తున్న గొప్ప సిఎం నారా చంద్రబాబు నాయుడునని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర మండలం, ఆమిదాల గొంది గ్రామంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్ర మానికి టిడిపి ఇంచార్జ్ తిప్పేస్వామి, రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వంద రోజుల్లో ఫించన్లు రూ.4వేలకు పెంపు, మెగా డిఏస్సి ప్రకటన, పేదలకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ సుజలస్రవంతి తాగునీటి పథకం ఏర్పాటు తదితర ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.గత వైకాపా ప్రభుత్వంలో పంచాయితీలకు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేశారన్నారు.వంద రోజుల్లో తెలుగుదేశం హయంలో మడకశిర నియోజకవర్గానికి రాళ్లపల్లి, రత్నగిరి రిజర్వాయర్లు, వక్క మార్కెట్ మంజూరు, మడకశిరను పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు నాంది పలకడం జరిగిందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు.మడకశిర మండలం హారే సముద్రం సమీపంలో త్వరలోనే సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరిం చడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుతో విద్యుత్ సమస్యను అధికమిం చడంతో పాటు భీడు భూముల రైతులకు ఆదా యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తా మన్నారు.సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి





బాటలో నడిపిస్తున్న గొప్ప సిఎం నారాచంద్రబాబు నాయుడునన్నారు.అమిదాలగొంది పంచాయతీలో రామగిరి, టిడి పల్లి, హెచ్ఆర్ పాల్యంలో 48 గంటల్లో మూడు బోర్లు తవ్వించాలని అధికారు లను ఆదేశించడం జరిగిందన్నారు. 100 రోజు ల్లోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమ లుకు ఎన్డిఎ ప్రభుత్వం పాటుపడుతున్న విషయం తెల్సిందేనన్నారు.ఏదిఏమైనను అవినీతి రహితమైన పాలన అందిస్తూ అన్నివిధాలుగా అభివృద్ధికి తన శాయశక్తులా పాటుపడుతానని ఎమ్మెల్యే రాజు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు వాల్మీకి మనోహర్, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ప్రతినిధులు, యువ నాటకుడు టిడి పల్లి మంజునాథ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కోట్ల రంగేగౌడ్ తదితరులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ సమస్యలు పరిష్కరించండి

స్థాయి సంఘ సమావేశంలో అధికారులను ఆదేశించిన జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురము సెప్టెంబర్ 20 మనంన్యూస్‌ప్రతినిధి :** తమ తమ గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని సంబంధిత అధికా రులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు జడ్పీటీసీలు పేర్కొన్నారు.జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జడ్పీ స్థాయి సంఘ సమావేశం జరిగింది. ప్రణాళిక, ఆర్థిక స్థాయి సంఘ, గ్రామీణాభి వృద్ధి స్థాయి సంఘం,విద్యా, వైద్యం స్థాయి, పనులు స్థాయి సంఘముల సమా వేశాలు జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరిగాయి.. వ్యవసాయ స్థాయి సంఘం జడ్పీ వైస్ ఛైర్మెన్ అధ్యక్షతన జరిగాయి.సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు, తమ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు.అనంతరం స్థాయీ సంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గంలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటిని పరిష్కరించాలని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే జిల్లా పరిషత్ అదనపు సమావేశ మందిరంలో సంబంధిత అధ్యక్షుల అధ్యక్షతన 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ, 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం సమావేశములు నిర్వహిం చారు.ఈ సమావేశాలలో జడ్పి ముఖ్య కార్య నిర్వహణ అధికారిణి శ్రీమతి ఓబులమ్మ, ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారిణి, సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి.సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# సంజు శామ్సన్, అభిమన్యు ఈశ్వరన్ సెంచరీలు

నిరాశ పర్చిన సూర్యకుమార్ యాదవ్ - ఇండియా- డీ 349 ఆలౌట్..ఇండియా- బీతో మ్యాచ్

ఇండియా- సీ జట్టు. 216/7..ఇండియా- ఏతో మ్యాచ్ - ఆసక్తికరంగా దులీప్ ట్రోఫీ



**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగుతోంది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఇండియా ఏ, సీ జట్ల మధ్య, ఇండియా బీ, డీ జట్ల మధ్య ఆఖరి రౌండ్ మ్యాచ్ శుక్రవారం జరిగింది. ఇండియా%-%డీ ఆట గాడు సంజు సామ్సన్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇండియా- బీ బౌలర్ శైనీ 5 వికెట్లు పడగొట్టాడు. ఇండియా - బీ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ టోర్నీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేసి ప్రేక్షకులను నిరాశపరిచాడు. మరో మ్యాచ్‌లో ఇండియా- ఏ జట్టులో శాశ్వత్ రావత్ 124, అవేశ్‌ఖాన్ అర్ధసెంచరీ సాధించారు. ఇండియా- సీ జట్టులో అభిషేక్ పోరెల్ అర్ధ సెంచరీ చేశాడు.

**సంజు సామ్సన్, అభిమన్యు ఈశ్వరన్ సెంచరీలు :** ఓవర్‌నైట్ స్కోర్ 306/5 పరుగులతో ప్రారంభించిన ఇండియా డీ జట్టు.. ఇండియా బీ బౌలర్ నవీదప్‌శైనీ దాటికి 87.3 ఓవర్లలో 349 పరుగులకు ఆలౌట్ అయ్యింది. నవదీప్‌శైనీ(5 వికెట్లు) నిప్పులు చెరిగే వేగంతో బంతులను సందించాడు. దీంతో శుక్రవారం ఉదయం 43 పరుగులు మాత్రమే చేసి మిగితా 5 వికెట్లను ఇండియా డీ జట్టు కోల్పోయింది. డీ జట్టులో స్టార్ ఆటగాడు సంజు సామ్సన సెంచరీతో సాధించాడు. 101 బంతులు ఎదుర్కొన్న సామ్సన్ 12 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 106 పరుగులు చేశాడు. అనంతరం ఇండియా బీ జట్టు ఆటముగిసే సమయానికి 56 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. జట్టులో కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ మరోసారి మారథాన్ ఇన్నింగ్స్ ఆడాడు. 170 బంతుల్లో 13 ఫోర్లు, సిక్సర్ సహాయంతో 116 పరుగులు చేశాడు. జగదీషన్ 13, సుయాష్ ప్రభుదేశాయ్ 16, ముషీర్ ఖాన్ 5, సూర్యకుమార్ యాదవ్ 5, నితీష్‌కుమార్‌రెడ్డి డకౌట్ అయ్యారు. క్రీజ్‌లో వాషింగ్‌టన్ సుందర్ 39, రాహుల్ చాహర్ 0





ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, ఆదిత్య థాకరే 2 వికెట్లు తీసుకున్నారు.

**ఇండియా- సీ 216/7:** ఇండియా ఏ బౌలర్ అకీబ్ ఖాన్, సామ్స్ ములానీ ధాటికి ఇండియా సీ జట్టు ఆట ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి 216 పరుగులు చేసింది. అకీబ్ ఖాన్ 3, సామ్స్ ములానీ 2 వికెట్లు తీసుకున్నారు. ఇండియా సీ జట్టులో అభిషేక్ పోరెల్ అర్ధ సెంచరీ సాధించాడు. 113 బంతులు ఎదుర్కొన్న అభిషేక్ 9 ఫోర్లతో 82 పరుగులు చేశాడు. బాబా ఇంద్రజిత్ 34, రుతురాజ్ గైక్వాడ్ 17, సాయి సుదర్శన్ 17 పరుగులు చేశారు. నారంగ్ 35, వైశాక్ 14 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. అంతకుముందు ఉదయం ఇండియా ఏ జట్టు ఓవర్‌నైట్ స్కోర్ 224/7తో ప్రారంభించి తొలి ఇన్నింగ్స్‌లో 297 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో శాశ్వత్ రావత్ 124, అవేశ్‌ఖాన్ 51(5 ఫోర్లు, 4 సిక్సులు), సామ్స్ ములానీ 44(5 ఫోర్లు,సిక్సర్),ప్రసిద్ధ్‌కృష్ణ34(7 ఫోర్లు) సాధిం చారు. ఇండియా సీ బౌలర్లు వైశాక్ 4, అన్షుల్ కాంబోజ్3,గౌరవ్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు.

# పోలీస్ స్టేషన్‌లలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడండి

**రాయదుర్గం సెప్టెంబర్ 20 మనంన్యూస్** : జిల్లా వ్యాప్తంగా తాలూకా, మండలాలలో ఉన్న ఆయా పోలీస్ స్టేషన్ లలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని, అలాగే శాంతి భద్రతల విషయంలో పార్టీలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ జగదీష్‌ను కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ సభ్యుడు కోరి నాగరాజు కోరారు. ఇందుకు జిల్లా ఎస్పీ స్పందించినట్టు ఆయన తెలిపారు. ముందుగా జిల్లా ఎస్పీ జగదీష్‌ను జిల్లా కేంద్రంలోని ఆయన ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, సాలవాతో సత్కరించారు.



# చంద్రబాబు అంటేనే మంచి పనులకు బ్రాండ్

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత ఎల్. నారాయణ చౌదరి



**రామగిరి ,సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం గత వంద రోజులుగా చేసిన ఎన్నో మంచి పనులను ప్రజలకు వివరిస్తూ చేస్తున్న వినూత్న కార్యక్రమం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు రామగిరి మండలం ,గరిమేకలపల్లి గ్రామంలో శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి గరిమేకలపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎల్ నారాయణ చౌదరి ఇంటింటా తిరుగుతూ చంద్రబాబునాయుడు చేస్తున్న పలు అభివృద్ధి ,సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు అంతేకాకుండా మరిన్ని అభివృద్ధి సంక్షేమ, పథకాలను చేయబోతున్నామని ప్రతిష్టాత్మకంగా మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పరిటాల సునీత ముమ్ముందు మరింత అభివృద్ధిని చేస్తారని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు సకాలంలో పూర్తి చేయండి

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న - బాధితులకు పరిహారం సకాలంలో అందేందుకు ప్రతిపాదనలు పంపాలి




**పుట్టపర్తి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** దర్యాప్తు పెండింగులో ఉన్న అట్రాసిటీ కేసులతో పాటు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.రత్న శుక్రవారం డిఎస్పీ స్థాయి అధికారులతో ఎస్సీ, ఎస్టీ, మిస్సింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం, హిందూపురం, కదిరి, పెనుగొండ, పుట్టపర్తి, సబ్ డివిజను పరిధిలో నమోదై, దర్యాప్తులో ఉన్న అట్రాసిటీ కేసులను సమీక్షించి, ఆయా కేసుల్లో ఇంత వరకు జరిగిన దర్యాప్తు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న మాట్లాడుతూ - అట్రాసిటీ కేసుల్లో చట్ట ప్రకారం వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే పోలీసు స్టేషనుల్లో కేసులు నమోదయ్యే విధంగా సంబంధిత డిఎస్పీలు పర్యవేక్షించాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు చేపట్టే డిఎస్పీ స్థాయి అధికారులు విధిగా సంఘటనా స్థలాలను సందర్శించాలని, ప్రత్యక్ష సాక్ష్యులను విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తును 60 రోజుల్లో పూర్తి చేసి, నిందితులపై అభియోగ పత్రాలను న్యాయ స్థానాల్లో దాఖలు చేయాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండుటకు గల కారణాలను పరిశీలించి, ఆయా అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. కేసుల్లో నిందితులపై నేరారోపణలు న్యాయ స్థానంలో నిరూపణ చేసేందుకు అవసరమైన ప్రధాన సాక్షుల విచారణ చేయాలని, సాంకేతిక ఆధారాలను సేకరించాలని, ధృవ పత్రాలను సంబంధిత రెవెన్యూ, మెడికల్ అధికారులు, ఫోరెన్సిక్ ల్యాబ్ నుండి త్వరితగతిన పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభియోగ పత్రాల తయారు చేయుటలో న్యాయ నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసులు దర్యాప్తులో ఉండుటకుగల కారణాలను అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేసి, దిశా నిర్ధేశం చేసారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం సకాలంలో అందేందుకు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలను సిద్ధం చేసి, కలెక్టరు ఆఫీసుకు పంపాలని, సకాలంలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సివిల్ రైట్స్ డే ద్వారా ఎస్సీ ఎస్టీ కాలనీలలో గ్రామ సభలు నిర్వహించి చట్టాలపై వారికి అవగాహన కల్పించాలన్నారు.బాలికలు, మహిళలు, యువకులు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి , అదృశ్యమైన వారి జాడ తెలుసుకోవాలన్నారు. పోక్స్ కేసులు పెండింగ్ గల కారణాలపై ఎస్పీ ఆరా తీశారు. జిల్లాలో రౌడీ షీటర్లు, మర్డర్ కేసులు వంటి వాటి వివరాలపై సమీక్షించారు.ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డిఎస్పీ లు కె.వి మహేష్, శ్రీనివాసులు ,శివ నారాయణ స్వామి డిటిఆర్‌బి సిఐ సతీష్ , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

### బిజెపి జిల్లా నాయకులు జయరాం



**కదిరి సెప్టెంబర్ 20 మనంన్యూస్:** నంబలపూలు కుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను పంచాయతీలో గూటి బైలు గ్రామంలో స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని బిజెపి జిల్లా సమాచార హక్కు చట్ట కన్వీనర్ జయరాములు గ్రామస్తులతో కలిసిశుక్రవారం తాసిల్దార్ నరేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 70 నిరుపేద కుటుంబాలు ఉన్నటువంటి ఈ గ్రామంలో గత పూర్వం నుంచి ఇప్పటిదాకా ఇక్కడ హిందూ స్మశాన వాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చాలా సార్లు ఉన్నత అధికారులు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని గ్రామంలో ఎవరైనా మరణిస్తే వంకల్లో వాగుల్లో పూడ్చాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అక్కడ ఇసుక నేల కాబట్టి కబేలాలు బయటకు పడి కుక్కలుపీకతింటున్నాయనిఇప్పటికైనా అధికారులు స్పందించి ఊరికి దగ్గరలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి గ్రామస్తులకు స్మశాన వాటిక కు స్థలంకేటాయించి స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారుకార్యక్రమంలోగొందిపల్లి ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.




గుమ్మగట్ట సెప్టెంబర్ 20 మనంన్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్యను గుమ్మగట్ట మండల టిడిపి మండల అధ్యక్షుడు రవిచంద్ర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ పూలమాలవేసి సాల్వతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఎలాంటి గొడవలకు తావు లేకుండా, విధులలో భాగంగా శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించి, సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు న్యాయం చేయాలని కోరినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిన్న కృష్ణ, కేజీబీవీ పాఠశాల చైర్మన్ పాలయ్య, మంజునాథ్, మారెన్న, పిడి వన్నూరప్ప, ఆంజనేయులు, ప్రవీణ్, వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ - మత్తు పదార్థలు, మాదక ద్రవ్యాలపై వీడియోలు ప్రదర్శించాలి - జిల్లా ఎస్.పి.జగదీష్

**అనంతపురం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ ప్రతినిధి :**
మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలపై జిల్లాలోని పాఠశాలలు,కళాశాలలు,, ఐటిఐ, పాలిటెక్నిక్, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ నార్కో కోఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఏర్పాటైన ఎన్ఫోర్స్మెంట్ విభాగం బాగా పనిచేయాలన్నారు. మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలు ఉపయోగించ కుండా ప్రతి పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించి డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్తాలను తెలియజేయాలన్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో డి-అడిక్షన్ వార్డు త్వరితగతిన పూర్తి చేయాలని, దీనికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్





మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు ఉపయోగించ కుండా గ్రామాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి మత్తు పదార్థలు, మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిమాణాలపై వీడియోలను ప్రద ర్శించాల న్నారు. మండలాల వారీగా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పాఠశాలలు, కళాశాలల్లో నో డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయా లన్నారు. ఎక్కడామత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గడిచిన 10 రోజుల్లో రెండు చిన్న చిన్న కేసులు వచ్చాయని విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. విద్యాశాఖ అధికారులను కలసి స్కూల్స్, ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీ, యూనివర్సిటీ లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.సమావేశంలో ఆర్డీవోలు వసంత బాబు, డిటిసి వీర్రాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో మారుతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకేరోజు మూడు ట్రాక్టర్లు సీజ్ సీఐ కౌలుట్లయ్య

**సింగనమల సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** సింగనమల మండలం పాపనేపల్లి గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న సింగనమల సిఐ ఈ సందర్భంగా సింగనమల సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో పాపినేపల్లి గ్రామం వద్ద మాటు వేసి మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు అలానే సింగనమల గార్లదిన్నె నార్పల మండలాలలో ఎక్కడైనా అక్రమ ఇసుక తరలిస్తున్న కర్ణాటక మద్యం పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు లాంటివి ఉంటే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.అలానే అక్రమ ఇసుక తరలించేటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవల్ని అందిస్తామని సింగనమల సిఐ తెలిపారు.



# శెట్టిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### మండల కన్వీనర్ సిద్దయ్య

**పెనుకొండ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :**
స్థానిక మండలం పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నూరు రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించామని నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీని, పెరిగిన పెన్షన్లను ఒకే రోజు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని, ప్రతినెలా ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు, స్థానిక సంస్థలకు నిధులు, పేద ప్రజల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ ప్రారంభిం చడం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేయడం, విజయవాడ నగరం వరదలపై కుటుంబ ప్రభుత్వం సాధించిన విజయాలని ఇలా అన్ని వర్గాలకు వంద రోజుల్లో మేలు చేకూర్చిన ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వమని ఇంటింటా తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేస్తూ అవగాహన కల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో బట్టా చిన్న వెంకటరాముడు,



బట్టా రామచంద్ర గోపాల్ నాయక్, మీసేవ సెక్షావలి, ఉప సర్పంచ్ నారాయణస్వామి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'నటసామ్రాట్' అక్కినేని జయంతి...

– నటసామ్రాట్ అక్కినేనికి తుదిశ్వాస విడిచే వరకూ నటించాలనే కోరికదం– నటసామ్రాట్ అక్కినేని జయంతి సందర్భంగా మహానటుడిగా గురించి మరికొన్ని విషయాలు...మనంలో మీకోసం



**గోరంట్ల సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** సెప్టెంబర్ 20వ తేదిన 'నటసామ్రాట్, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే'.. అక్కినేని నాగేశ్వర రావు 99వ జయంతి సందర్భంగా అక్కినేని కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఏఎన్నార్ కి నివాళులర్పిస్తున్నారు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏఎన్నార్ మరియు నాగార్జున ఫ్యాన్స్ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.. దీంతో సోషల్ మీడియాలో అక్కినేని అభిమానులు ఏఎన్ఆర్ జయంతి వేడుకలు హ్యాష్ ట్యాగ్స్ ట్రెండ్ అవుతున్నాయి. ఆ మహానటుడిగా గురించి మరికొన్ని విషయాలు" మనంలో మీకోసం...నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు.. తెలుగు సినిమా పరిశ్రమలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త చరిత్ర సృష్టించారు. తెలుగు ప్రేక్షకాభిమానుల ఆదరణ చూరగొన్న మహోన్నత వ్యక్తి ఏఎన్నార్. నటుడిగానే కాకుండా.. స్టూడియో అధినేతగా, నిర్మాతగా అభిరుచిని చాటుకున్నారు. సెప్టెంబర్ 20న అక్కినేని జయంతి.అక్కినేని 1923 సెప్టెంబర్ 20న కృష్ణాజిల్లాలోని రామాపురంలో జన్మించారు. నాటక రంగం నుండి సినిమాల వైపు వచ్చిన ఏఎన్నార్ తన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారు. ఆయన సినిమాలు, వాటి రికార్డులు, ఆయన పోషించిన పాత్రలు వంటి వాటి గురించి ఎంత చెప్పినా తక్కువే. సాంఘిక, పౌరాణిక, జానపద సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించారు నటసామ్రాట్.అక్కినేని తొలి స్వర్ణోత్సవ చిత్రం 'దసరాబుల్లోడు', తెలుగులో తొలి ద్విపాత్రాభినయం చేసిన నటుడు ఆయనే కావడం విశేషం. 'సీతారామ జననం' చిత్రంతో మొదలుకుని.. 'మాయాబజార్', 'చెంచులక్ష్మీ', 'భూకైలాస్', 'శ్రీకృష్ణార్జునయుద్ధం', 'బాలరాజు', 'రోజులు మారాయి', 'నమ్మినబంటు', 'మిస్సమ్మ', 'సంసారం', 'గుండమ్మకథ', 'బ్రతుకుతెరువు', 'అర్ధాంగి', 'ఆరాధన', 'దొంగ రాముడు', 'డాక్టర్ చక్రవర్తి', 'మాంగల్యబలం', 'ఇల్లరికం', 'శాంతి నివాసం', 'భార్యాభర్తలు', 'వెలుగు నీడలు', 'ధర్మదాత', 'బాటసారి', 'దేవదాసు', 'ప్రేమనగర్', 'ప్రేమాభిషేకం', 'మేఘసందేశం', 'సీతారామయ్య మనమరాలు'.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరపురాని చిత్రాలున్నాయి. తన అద్భుతమైన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారు ఏఎన్నార్..భార్య అన్నపూర్ణ పేరుతోస్టూడియో, నిర్మాణ సంస్థ నెలకొల్పి తననెంతో గొప్ప నటుడిగా తీర్చిదిద్ది, పేరు ప్రఖ్యాతులు కల్పించిన సినీ కళామతల్లి రుణం తీర్చుకున్నారు. తుదిశ్వాస వరకూ నటిస్తూనే ఉండాలనేది ఆయన కోరిక. అలాగే తుదిశ్వాస వరకు నటించారు. నట వారసుడు నాగార్జున, మనవళ్ల నాగ చైతన్య, అఖిల్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుని, 'మనం' రూపంలో అక్కినేని కుటుంబానికి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఓ మధురమైన జ్ఞాపకాన్ని మిగిల్చి వెళ్లారు.భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన పోషించిన ఎన్నో అద్భుతమైన పాత్రల రూపంలో ఎప్పుడూ మనతోనే ఉంటారు. తెలుగు వెలుగు ఉన్నంతకాలం, తెలుగు వెలుగుతున్నంత కాలం..తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతకాలం 'అక్కినేని' ఉంటారు.ఏఎన్నార్ జయంతి సందర్భంగా సోషల్ మీడియాలో ఏఎన్ఆర్ జయంతి వేడుకలు హ్యాష్ ట్యాగ్స్ ట్రెండ్ అవుతున్నాయి

# పౌష్టికాహార మసోత్సవాలు



**పామిడి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని పోగు రూరు గ్రామమందుఅంగన్వాడి వాడీ కేంద్రంలో పౌష్టికాహార మసోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరు తప్పకుండా పౌష్టికాహారం తీసుకవాలని సూచించారు. ప్లాష్టికాహారం లోనే రక్తహీనత తగ్గుతుంది అని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తోనే రస్తహీనత దూరమవుతు ందని తెలి పారు. ప్రతి ఒక్కరు సమతుల్య అహారం తిసుకోవాలన్నరు. ఆహారం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సుచించారు. చేతులు శుభ్రంగా కడుక్కున్నతర్వతఆహారంతీసుకో వాలని సూశించారు. మనం రోజు. తిసుకోనే ఆహరంలోకూరగాయలు.ఆకుకూరలుచిరుధాన్యాలుపండ్లు పాలు, మెలకలు వండిన కురగాయలే తినాలని తెలియజేశారు, ఈ కార్యక్రమునికి సూపర్ వైజర్ రామలక్ష్మి, అంగనవాడీ టీచరు శివల క్ష్మి, స్కులు టీచరు ప్రకాష్ రెడ్డి మహిళపోలిసలక్ష్మిదేవిగ్రామంలోనిగర్భవతులుబాలింతలుప్రజలు వెళ్ళరన్నారు.

## ప్రతి పంచాయతీకి కార్యదర్శులు నియమించండి



**బెలుగుప్ప సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** శుక్రవారం రోజు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య తరఫున గౌరవ జిల్లా కలెక్టర్‌ని బెలుగుప్ప మండలం రాం సాగరం గ్రామ పంచాయతీలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగ రోజు కలిసి బదిలీలు విషయం పైన ఒక రిప్రజెం టేషన్ ఇవ్వడం జరిగినది, ప్రతి గ్రామ పంచాయతీ కి ఒక పంచాయితీ కార్యదర్శిని నియమించాలని మరియు ప్రతి పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేసి బదిలీలు చేపట్టాలని కోరడమైనది. అలాగే గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 ల పంచాయతీ కార్యదర్శులుకు పూర్తిగా పిల్ చేసిన తరవాత గ్రేడ్ 4లో మిగిలి ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ లకు సచివాలయం కార్యదర్శులు (గ్రేడ్ 5) అయినటువంటి వారిని మిగతా గ్రామ పంచాయతీ లలో నియమించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రవి కుమార్, గోపాల్, వెంకటేష్, జగదీష్, పాండు, ఉమ శంకర్, ఉమాదేవి,శ్రీరాములు, అశోక్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ

**గోరంట్ల సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** మండల పరిధిలోని మల్లాపల్లి సర్పంచ్ శివానంద సొంత నిధులతో మల్లాపల్లి పంచాయతీ బుగానిపల్లి గ్రామంలో వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివానందతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యసాయి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పాటూరి శంకర్ రెడ్డి, సిద్దారెడ్డి, చంద్ర, వాసుదేవ రెడ్డి, గంగాధర్, నాగరాజు, గోపాలప్ప, తదితరులు పాల్గొన్నారు



# పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పుట్టపర్తి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, శుక్రవారం అరటి ,వేరుశనగ , మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి సమీపంలోని కొత్తచెరువు మండలం ఓబులదేవరపల్లి గ్రామానికి చెందిన హరి వర్ధన్ రెడ్డి రవీంద్రారెడ్డిలకు చెందిన అరటి ,వేరుశనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. హరి వర్ధన్ రెడ్డి 15 ఎకరాల అరటి తోటను రెండు ఎకరాల వేరుశెనగ, సాగు చేస్తున్నారు. రవీంద్ర రెడ్డికి చెందిన మొక్కజొన్న, పంట సాగు చేస్తుండగా ఇరువురు పంటలను కలెక్టర్ పరిశీలించి, రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు, అరటిపంటే ఎందుకు ఎంచుకున్నారని రైతును కలెక్టర్ ప్రశ్నించగా అరటిపంటి వలన ఎక్కువ లాభాలను ఆర్జించడమే కాక, వ్యవసాయ కూలీలు అదనంగా అవసరం లేదని తక్కువ మందితో వంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. డ్రిప్పు ఇరిగేషన్ ద్వారా పంటను సాగు చేస్తున్నామని అధిక పెట్టుబడి ఉన్న ఈ పంట లాభదాయకమేనని తెలిపారు. గత నాలుగు నెలలు క్రితం వండిన పంట అరటిపంట పులివెందులకు చెందిన నాగార్జున రెడ్డి అనే వ్యక్తికి అమ్మి దళారుల చేతులలో మోసపోయామని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.నాగార్జున రెడ్డి అనే వ్యక్తి ఐదు లక్షల రూపాయలు సరుకు తీసుకువెళ్లి 2 లక్షల మాత్రమే చెల్లించి మిగిలినది ఇవ్వకపోగా ఏలాంటి సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై తమకు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేస్తే అతనిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతుకు హామీ ఇచ్చారు.అనంతరం రవీంద్ర రెడ్డి వేరుశనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించి దిగుబడి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. బావులు, బోర్లు క్రింద సాగుచేసిన వేరుశనగ పంట దిగుబడి బాగా ఉందని, మెట్ట ప్రాంతంలో వేసిన వేరుశనగకు వర్షాభావంతో జిల్లాలో దెబ్బతింటున్నాయని తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి కలెక్టర్ దృష్టికి పండిన పంటను ఎవరు పడితే వారికి అమ్మి మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అరటి పంటను,మొక్కజొన్నను అమ్ముకోవడానికి సత్య సాయి జిల్లాలో మార్కెట్ సౌకర్యం కల్పించాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్రిప్ ఇరిగేషన్ అధికారి, డ్రిప్ ఇరిగేషన్ జైన్ కంపెనీ మేనేజర్ రామానాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా చందు



**బెలుగుప్ప సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభలు కళ్యాణ్ దుర్గం పట్టణంలో నిర్వహించుకోవడం జరిగినది. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా నూతన కమిటీలో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న తగ్గుపర్తి చందు ను ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన అనంతపురం జిల్లాలో సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసత గృహాల హాస్టల్లో సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని తెలిపారు కస్తూర్బాయ్ గురుకుల పాఠశాలలో జిల్లాలో అర్ధాంతరంగా నిర్మాణంలో ఆగిపోయినాయి వాటిని ప్రారంభించేం తవరకు జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు .ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉన్నత చదువు లకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు జిల్లాలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేస్తామని పిలుపునిచ్చారు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా నా ఎన్నికలకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులు హనుమంతు యాదవ్‌కి రెండవ సారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుళ్లాయి స్వామికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం చంద్రబాబు నాయుడు కే సాధ్యం...

– అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకున్న కూటమి ప్రభుత్వం

– ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ...



**రొద్దం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** సంక్షోభంలోనూ సంక్షేమం అందిం చడం అది ఒక చంద్రబాబు నాయుడుకి సాధ్యమని రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. రొద్దం మండలం కొగిర గ్రామంలో ఇది మంచి ప్రభుత్వంలో కార్యక్ర మంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సవితమ్మ ఇంటి ంటికి వెళ్లి వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొన్నారు. అనం తరం ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటి నీ వెంటనే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం, మంచి మనసున్న ప్రభుత్వం"అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని నిరూపిం చబడిందని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న,16, 437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదలచేసా రని,అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాం గులకు రూ.6000 ఇస్తున్నారని,లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ ప్రారం భించారని,నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ఉచిత ఇసుక విధానం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి సవితమ్మ తెలియ జేశారు. మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరుచేశారని 3నెలల్లో నేరాష్ట్రంలోఅభివృద్ధిని పరుగులు పెట్టి స్తున్న చంద్రబాబు పెనుకొండలోరూ. 23.31 కోట్లతో 41.50కిలోమీటర్లరోడ్లనిర్మాణం చేపడుతున్నామని మంత్రిసవితమ్మ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



# కులవృత్తులను ఆదుకోవడం కోసమే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం

మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి



**కదిరి సెప్టెంబర్ 20 మనంన్యూస్:** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప ఆలోచనలతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టి కుల వృత్తులను ఆదుకోవడం జరుగు తుందని మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి పేర్కొన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం తీసుకొచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా విశ్వకర్మ ట్రైనింగ్ పూర్తి అయిపోయిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఏపీ డిఐ అధికారులు, ముఖ్య అతిథిగా బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి , విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్ హసనాపురం చంటి పాల్గొన్నారు , ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి తది తరులు మాట్లాడుతూ ఈ విశ్వకర్మ యోజన 2028 సంవత్సరం వరకు ఉంటుందని, చేతి వృత్తిదారులు వారి నైపుణ్యాన్ని పెంపొందించాలని దేశ ప్రధాని ఈ పథకాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈరోజు ట్రైనింగ్ పొందిన వారందరికీ బ్యాంకుల ద్వారా 1 లక్ష నుండి 3 లక్షల వరకు అందిస్తారని మీరే కాకుండా ఇతరులకు కూడా చెప్పి విశ్వకర్మకు అప్లై చేసుకోవాలని తెలియ జేయ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పుట్టపర్తి విశ్వకర్మ కోఆర్డినేటర్ మురళి, పట్టణ అధ్యక్షులు కొత్త రమేష్, మహిళా నాయకురాలు కృష్ణవేణి, ఓబీసీ మోర్చారూరల్అధ్యక్షులుమధు,గిరిజనమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద నాయక్ , ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండ్లతో ఇసుక తరలిస్తే తాటతిస్తా?

దాదాపు ఎన్నో ఏళ్లుగా ఎడ్లబండ్లుతో ఇసుక తరలించినా ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో చలనాలు ఆంక్షలు ?

ఎక్కడినుండి వచ్చాయి ఈ నియమ నిబంధనలు? పామిడి మండలంలో మాత్రమేనా రాష్ట్రమంతటానా?





**పామిడి సెప్టెంబర్ 20 మనంన్యూస్** : స్థానిక మండల పరిధిలో ఇసుక తరలిస్తున్న 10 ఎడ్లబండ్లును తహసీల్దార్ కార్యాలయం నందు సీఐ యుగంధర్ బైండోవర్ చేశారు , ఎడ్లబండ్లుతో ఆవసరాల నిమిత్తం మాత్రమే ఇసుకను తీసుకెళ్ళాలని అలా కాకుండా ఇసుకను అమ్ము కుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, దాదాపు ఎన్నో ఏళ్లుగా ఎడ్లబండ్లుతో ఇసుక తరలించి జీవనం సాగిస్తున్నామని ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో చలనాలు ఆంక్షలు విధిస్తున్నారని ఎడ్లబండ్ల యజమానులు వాపోతు న్నారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇంతకు మునుపు ఎన్నో సార్లు దగ్గరలో ఉన్న వాగులు వంకలు నదులలోనుండి ఉచితంగా తీసుకెళ్ళ చ్చు అని చెబుతున్నా ఇప్పుడు కొత్తగా ఎక్కడ లేని ఈ నియమ నిబంధనలు పామిడి మండలంలో అమలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు ,ఎన్ని ప్రభుత్వాలు వచ్చి వెళ్ళినా మునుపెన్నడూ ఎప్పుడు ఇలా జరగలేదు అని కొందరు లాబార్జనలో భాగంగా చెప్పుడు మాటలకు అధికారులు తలొగ్గి ? ఈ చలనాలు ఆంక్షలు విదిస్తున్నారని ఎడ్లబండ్లు కూలీలు వాపోతున్నారు అలాగే ఎడ్ల బండ్లతో ఇసుకను తరలించి పొట్ట గడుపుకునే మా నోట్లో దుమ్ముకొట్టారు , అని ఎడ్లబండ్ల కూలీలు అలాగే స్థానికులు ప్రజా సంఘాలు అంటున్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**గోరంట్ల సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** మండలపరిధిలోని గౌని వారి పల్లి గ్రామంలోభవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీని 20 మందితో ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం పెనుకొండ నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకమిటీ సభ్యులు నార్సింపల్లి ఆంజనేయులుహాజరై య్యారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్య దర్శులుగా నరసింహులు , లక్ష్మీపతి,సహాయ కార్యదర్శిగా మేకల మల్లికార్జున్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రారంభమైన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్...



**సింగనమల సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** సింగనమల మండల కేంద్రంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి క్రీడా పోటీలలో కబడ్డీ అండర్ 17 సింగనమల జట్టు అండర్ 14 పెరవలి జట్టు, అండర్ 17 బాలికల విభాగంలో ఎం జె పి స్కూల్ వండర్ 14 విభాగంలో సలకం చెరువు, వాలీబాల్ బాలర విభాగంలో అండర్ 14 అండర్ 17 బండమీద పల్లి, జట్టు బాలికల వాలీబాల్ అండర్ 14 ఎంజెపి స్కూల్ అండర్ 17 బండిమీద పల్లి, బ్యాడ్మింటన్ అండర్ 17 సలకం చెరువు అండర్ 14 సింగనమల బాలికల విభాగంలో అండర్ 17 అండర్ 14 సలకం చెరువు ఖో ఖో విభాగంలో అండర్ 17 కేజీబీవీ అండర్ 14 ఎం జె పి స్కూల్ పలు విభాగాలలో విజయం సాధించడం జరిగింది. ఈ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సుజాతమ్మ మండల విద్యాశాఖ అధికారులు శివప్రసాద్ నరసింహ రాజు ప్రారంభించారు



# పురంలో ప్రారంభమైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం..



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** శాసనసభ్యులు నంద మూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఉమ్మడి కూటమి ప్రభుత్వం నేతృత్వంలో వందరోజుల పాలన పై రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని హిందూపురంలో శుక్రవారం నాడు ప్రారంభించారు. ధర్మపురం బోయపేట శ్రీకంఠపురం నందు టిడిపి శ్రేణులు ఉమ్మడి కుటుంబం సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల పాలన పై ప్రజలకు కరపత్రాలు అందించి వివరించారు గత ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం అత్యంత వెనుకబడిన విధానాన్ని వివరిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తలపెడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే తొలి సంతకంగా ప్రతి పేద వృద్ధులకు వితంతువులకు అవ్వ తాతలకు వికలాం గులకు పెద్ద ఎత్తున పెన్షన్లు పెంచి మూడేళ్ల బకాయితో పాటు 7000 అందించడం దేశంలోనే ఎక్కడా జరగలేదన్నారు గత ప్రభుత్వంలో 1000 రూపాయలుపెన్షన్నిపెంచడానికిఐదుసంవత్సరాల తీసుకుంటే ఈ ప్రభుత్వము

## కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన భేష్

వచ్చిన తొలి రోజులోనే వెయ్యి రూపాయలు పెంచి ఆయా వర్గాల్లో ఆనందాన్ని నింపింది అన్నారు అలాగే ఇటీవల విజయవాడలో వచ్చిన వరద బీభత్సంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు బాసరగా నిలిచి ఆదుకోవడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు వడ్డీ అంజనప్ప పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి షఫీవుల్లా కౌన్సిలర్లు సతీష్ కుమార్ రాఘవేంద్ర దుర్గ మంజుల నాయకులు ప్రెస్ వెంకటేష్ అంజాద్ నిమ్మకాయల రాము దేశాయి మురళి దుర్గా నవీను షబ్బీర్ అంజి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్ఎన్ఎల్ సేవలు మరింత ప్రియం




**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 20 మనం న్యూస్ :**
బిఎస్ఎన్ఎల్ సేవలు వినియోగదారులకు మరింత సులభ తరంగా పొందడానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.. సదస్సులో20 టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రై సిఏజి సభ్యురాలు శారద పాల్గొన్నారు. పెనుకొండ జేటిఓ ఉమా ప్రసాద్ ఏపీఎం రామాంజనేయులు హాజరయ్యారు. సమావేశంలో సిఐజి మెంబర్ శారద మాట్లాడుతూ వినియోగదారులు టెలికాం సేవలో వినియోగ దారుల ప్రయోజనాలను సంరక్షించడం కోసము టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ కేంద్ర ప్రభుత్వం 1997లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ టెలికాం సేవలను నాణ్యత ప్రమాణాలతో రూపొందించి వీటిని సమర్థవంతంగా అమలు చేయటానికి వినియోగదారుల ప్రయోజనాల ను హక్కులను కాపాడటానికి కృషి చేస్తుందన్నారు. వినియోగదారుల ప్రయోజ నాల కోసం ట్రాయ్ మై స్పీడ్ ఆప్‌మై కాల్‌యాప్‌ను రూపొందించారని తెలియజేసినారు. వినియోగదారులు ఏదైనా పనిలో ఉన్నప్పుడు అనుచిత కాల్స్ వస్తే వినియోగదారుల పనులకు అంతరాయం ఏర్పడుతుంటే స్టార్ జీరో నొక్కి 1909కు కాల్ చేసి అనుచిత కాల్స్‌ను నిరోధించు కోవచ్చు అన్నారు. ఈ యాప్‌ను ఆప్‌గా ఆండ్రాయిడ్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలియజేశారు. అలాగే మై స్పీడ్ ఆప్‌ను ఉపయోగించుకుంటే మీ నెట్వర్క్ ఎంత స్పీడులో పనిచేస్తుందో తెలుసుకోవచ్చునని మై కాల్ యాప్ ద్వారా వినియోగదారుడు వేరొక వినియోగ దారుడుకి ఫోన్ చేస్తే ఎంత తొందరగా కాల్ కనెక్ట్ అవుతుందో లేదా లేటుగా కనెక్ట్ అవుతుందో తెలుస్తుంది అన్నారు. అంతేకాకుండా వినియోగదారులు తన వేరే నెట్వర్కు మారాలనుకుంటే పోర్టబుల్ కనెక్టివిటీ చేసు కోవచ్చునని దీని ద్వారా నెంబర్ మారదని కేవలం నెట్వర్క్ మాత్రమే మారుతుం దన్నారు. అంతేకాకుండా వినియోగదారులు సేవల్లో సంబంధిత కమ్యూనికేషన్స్‌లో ఏదైనా ఇబ్బంది అవుతే ఉదాహరణకు వినియోగ దారుడు ఇంకొక వినియోగదారునితో మాట్లాడు తున్నప్పుడు కాల్ కట్ అవుతే వినియోగదారుడు కస్టమర్ కేర్‌లో కంప్లైంట్ ఇస్తే వారికి డాకెట్ నెంబరు వినియోగదారునికి ఇస్తారు ఆ నెంబర్ ద్వారా వినియోగదారుని సమస్య పరి ష్కారం కాకపోతే సీఏజీ మే బర్ను సంప్రదిస్తే మీ సమస్య పరిష్కరించుకోవచున్నారు. కస్టమర్ కేర్ సెంటర్స్ 24 గంటలు పని చేస్తుంద ్నారు. ముఖ్యంగా డబ్బులు ట్రాన్సాక్షన్స్ చేసేటప్పుడు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ఏట



ీఎంలలో డబ్బులు డ్రా చేసేటప్పుడు పిన్ నెం బర్లు పక్కవారితో చెప్పకూడదని తెలియజేశారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్‌లో వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ఇబ్బందులు ఎదురవుతే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని లేకుంటే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు కంప్లైంట్ చేయ లన్నారు. బిఎస్ఎన్ఎల్ జెటిఓ ఉమా ప్రసాద్ మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరిన్నిసేవలుఅందించడానికి కృషి చేస్తామన్నారు. ఏపీఎం రామాంజ నేయులు మాట్లాడుతూ రాయ సేవలను వినియోగదారులు ఉపయోగించుకోవాల్సిందిగా తెలియ చేశారు. మరింత సమాచారం కొరకు వినియోగదారులకు రాయి వారు మెటీరియల్ రూపొందించారని సిఐజి నెంబర్ తెలియజేశారు. మెటీరియల్ ను జేటిఓ ఆవిష్కరుస్తు సదస్సుకు విచ్చేసినటువంటి 100 మంది వినియోగ దారులకు ఈ మెటీరియల్ను పంపిణీ చేయడం జరిగింది. సదస్సుకు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవా ప్రతినిధులు మరియు స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెం ట్ బాబు వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ కార్యదర్శి సాయి చరణ్ ఈసీ మెంబర్స్ లక్ష్మీ హనుమంత రెడ్డి ట్రెజరర్ శివ ప్రసాద్,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు

## మంచి ప్రభుత్వానికి చేయూతనివ్వండి : రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఈ ప్రభుత్వాని దే

– ఇన్చార్జ్ ఎంపీడీవో సరస్వతి



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలా చేయూతనందిస్తూ అభివృద్ధి బాటలో 100 రోజుల పరిపాల నను పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సోమందేపల్లి మండల ఇన్చార్జి ఎంపీడీవో సరస్వతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సరస్వతి అధ్యక్షతన మంచి ప్రభుత్వం స్టిక్కర్లు ఆవిష్కరించారు. హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ సిద్ధ,లింగప్ప, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, సచివాలయ ఉద్యోగులు, అధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ లో ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించారు. ప్రజలతో మమేకమై వందరోజుల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వివరించారు. 100 రోజుల్లో మెగా డియస్సీ,పింఛన్ 4 వేలు,ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, ఐదు రూపాయలకే కడుపు నిండ అన్నం పెట్టే అన్నా క్యాంటిన్,అన్నదాతల బకాయిల చెల్లింపులు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన ఘనత చంద్ర బాబుదే అన్నారు. విజయవాడలో వరద బీభత్సాన్ని ఎదుర్కొని పది రోజులు నిద్రాహారాలు మాని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూవరద బాధితు లకు సహాయ సహకారాలు మానవత్వంతో అందించిన ఏకైక సియం చంద్రబాబే అన్నారు కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో అందరి కష్టాలు తీర్చి, నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించి,ఏపిని అగ్ర స్థానంలో నిలుపుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్సి రామాంజి నేయులు, ఈఓఆర్డి, మాజి జెడ్పిటిసి వెంకటరాముడు, మాజి ఎంపిపి వెంకటేషులు,చల్లాపల్లి రామకృష్ణ, సంజీవరెడ్డి,భానుకిర్తి,మాగెచెరువు సర్పంచు నరసిం హులు,జనసేన నాగరాజు,బాబయ్య,చెన్నాపురం అంజి,లప్లీ సతీష్,హేమంత్, ఆనంద్,మన్సుర్, రమేష్,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## జగనన్న...ఉషమ్మ నాయకత్వం వద్దు...శంకరనారాయణ ముద్దు...

– పెనుకొండ కోటపై వైసీపీ జెండా ఎగరవేయడమే...మా అజెండా





**గోరంట్ల సెప్టెంబర్20 మనంన్యూస్ :** గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప గోరంట్ల టౌన్ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ సరోజ నాగే నాయక్ గృహం లో మండల వైసిపి నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ముక్త ముక్తకం ఠంతో అందరూ ఏక తాటిపై ఓకే మాటగా అన్నా జగనన్న పెనుగొండ నియోజకవర్గానికి ఉషమ్మ నాయకత్వం వద్దు శంకర్ నారాయణ ముద్దు అని,మా పెనుకొండ నియోజకవర్గంలోగత 2019 ఎన్నికల్లో మీ (మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి)సహకారంతోపెనుగొండ నియోజకవర్గంలో మాల గుండ్ల శంకరనారాయణ పోటీ చేసి అందరికీ అందుబాటులో ఉంటూ అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా ఎవరికి ఏ ఆపద వచ్చినా ఫోన్ చేయగానే రిసీవ్ చేసుకుంటూవైసిపి నాయకులు కార్యకర్తల మనోభావాలకి అనుకూలంగా నడుచుకుని 30 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ కంచుకోటను ఉన్న పెనుగొండ కోటను బద్దలు కొట్టి విజయం సాధించి, పెనుగొండ కోటపై వైసీపీ జెండా ఎగరవేసిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ నాయకత్వం మాకు కావాలని,పెనుకొండ నియోజకవర్గం లో మా అందరి మనోభావాల ప్రకారం పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్తగా మాలగుండ్ల శంకర నారాయణ నియమించాలని వారు వైసిపి అది నేత జగన్మోహరెడ్డిని కోరారు. ఈ వైసిపి సమావేశ కార్యక్రమం లో వందలాదిమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీప్రజా ప్రతి నిధులు నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** విజయవాడ ముంపు ప్రాంతాల వరద బాధితుల సహాయార్థం కళ్యాణదుర్గంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్ సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల విద్యా శాఖఅధికారులుశ్రీధర్, తిప్పేస్వామిఓబుళపతిఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్,వినియోగదారుల సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి ఈశ్వరయ్య తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నాయకులు కె నరసింహులు హాస్టల్ వార్డెన్ నాగరాజు సమన్వయకర్త జి అశోక్ కుమార్ సహాయకులు ఆది ఆంధ్ర తిప్పేస్వామి వైద్య సిబ్బంది సోమ శేఖర్ తదితరులు విజయవాడ ముంపు ప్రాంతాల వరద బాధితులకు స్పందించు సాయమందించు అనే స్ఫూర్తితో పట్టణమునందు విద్యార్థుల నుంచి సామాజికస్పృహఉన్నటువంటి ప్రజలఉద్యోగ ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించి లక్ష రూపాయల చెక్కును స్థానిక శాసనసభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి కార్యాలయం నందు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులు సామాజిక స్ఫూర్తితో మానవతా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని నా యజ్ఞంలో పాలుపంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు

## పవన్ కళ్యాణ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,సెప్టెంబర్ 20,మనంన్యూస్:** అమరాపురం మండలం, వలస గ్రామ సచివాలయం అసిస్టెంట్ సర్వేయర్‌గా పనిచేస్తున్న తమ్మడేపల్లి గ్రామానికి చెందిన మాల పవన్ కళ్యాణ్ గురువారం సాయంత్రం తన నివాసం ఆవరణంలో విద్యుత్ షాక్‌కు గురై అకాల మృతి చెందిన విషయం తెల్సిందే. మడకశిర ప్రభుత్వ అస్పత్రిలో ఉన్న పవన్ మృతదేహంను శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు టిడిపి ఇంచార్జి తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి సందర్శించి పార్తివదేహంపై పూలమాలలువేసి నివాళులు అర్పించారు. పవన్ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారు దేవుడిని ప్రార్థించారు. మృతుని అన్న మధు సుదన్, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతునికి ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ సౌకర్యాలను త్వరగా అందించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజు భరోసానిచ్చారు.



## సికె పల్లి ఎంఆర్ఓగా సురేష్ కుమార్

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :**
సత్య సాయి ( పుట్టపర్తి) జిల్లా కలెక్టర్ చేతన్ ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి మండలం ఎంఆర్ఓగా సురేష్ కుమార్ శుక్రవారం విధుల బాధ్యతలు స్వీకరించారు. ఎంఆర్ఓ సురేష్ కుమార్ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుండి చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి రావడం జరిగింది. నూతనంగా విధులకు విచ్చేసిన ఎమ్మార్వో కు రెవిన్యూ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న ఎంఆర్ఓ హమిద్ భాష సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లడం జరిగింది.

